ప్రజాశక్తి

బుధవారం 3 ఏప్రిల్ 2024 | 8 పేజీలు

ప్రకాశం | బాపట్ల

కాంగ్రెస్ అభ్యర్థులు వీరే..

తొలి జాబితా విడుదల చేసిన నాయకత్వం

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

ప్రకాశం, బాపట్ల జిల్లాల్లో బాపట్ల పార్లమెంట్, 8 అసెంబ్లీ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసే అభ్యర్థుల పేర్లను ఏఐసిసి జనరల్ సెక్రటరీ కెసి.వేణుగోపాల్ మంగళవారం ప్రకటించారు. పోటీ చేసేందుకు ఉత్సాహంగా ఉన్న నేతల నుంచి పార్టీ దరఖాస్తులను ఆహ్వానించింది. వాటిని పరిశీలించిన పార్టీ అధిష్టానం అభ్యర్థుల జాబితాను విడుదల చేసింది. బాపట్ల ఎంపీ అభ్యర్థిగా జెడి శీలం, బాపట్ల జిల్లాలోని వేమూరు అభ్యర్థిగా బురుగు సుబ్బారావు, అద్దంకి అభ్యర్థిగా అడుసుమల్లి కిషోర్‌బాబును నియమించారు. ప్రకాశం జిల్లాలో దర్శి–పొట్లూరి కొండారెడ్డి, ఒంగోలు–బట్టి రమేష్‌బాబు, కొండపి–శ్రీపతి సతీష్, మార్కాపురం – షేక్ సైదా, గిద్దలూరు – పగడాల పెదరంగస్వామి, కనిగిరి – కదిరి భవాని, కందుకూరు–గౌస్‌మొహిద్దీన్‌లను అభ్యర్థులుగా ప్రకటించారు. వీళ్లందరూ ఎన్నికల్లో పోటీకి సన్నద్ధమవుతున్నారు.

జేడీ శీలం
బాపట్ల ఎంపీ అభ్యర్థి

బుగర సుబ్బారావు
వేమూరు అభ్యర్థి

పుట్లూరి కొండారెడ్డి
దర్శి అభ్యర్థి

ఎ.కిషోర్‌బాబు
అద్దంకి అభ్యర్థి

బి.రమేష్‌బాబు
ఒంగోలు అభ్యర్థి

శ్రీపతి సతీష్
కొండపి అభ్యర్థి

షేక్ సైదా
మార్కాపురం అభ్యర్థి

పి.పెద్దరంగస్వామి
గిద్దలూరు అభ్యర్థి

కదిరి భవాని
కనిగిరి అభ్యర్థి

ఊపందుకున్న ప్రచారం

- పలు నియోజకవర్గాల్లో భారీగా చేరికలు
- కొనసాగుతున్న వ్యూహాత్మక భేటీలు..సమ్మేళనాలు
- గెలుపు వ్యూహాలతో వేడెక్కుతున్న నియోజకవర్గాలు

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

వైసిపి, టిడిపి కూటమికి అభ్యర్థులు తేలిపోయారు. మరో వైపు కాంగ్రెస్ పార్టీ కూడా అభ్యర్థులను రంగంలోకి దింపుతోంది. ఇప్పటివరకూ సన్నాహక కార్యక్రమాల్లో ఉన్న వైసిపి, టిడిపి కూటమి అభ్యర్థులు ఇప్పుడు ప్రచారం మొదలుపెట్టారు. నియోజకవర్గాల్లో ఎన్నికల వాతావరణం వేడెక్కుతోంది. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించాక చాలా సమయం ఉందనే భావనతో కొందరు నెమ్మదించారు. ముందుగా నియోజకవర్గాల్లో తిరుగుతున్న అభ్యర్థులు ప్రచార వేగం తగ్గించారు. ఇప్పుడు అందరూ మళ్లీ వేగం పెంచారు. ప్రచారానికి ప్రణాళికలు రూపొందిస్తున్నారు. తాజాగా పింఛన్లపై రాజకీయం సాగుతున్న తరుణంలో వాటిపై రెండు పార్టీలూ దృష్టి సారించాయి. తెలుగుదేశం నేతలు పలుచోట్ల అధికారులను కలిసి వినతిపత్రాలు ఇచ్చారు.

ఇంటింటికీ తిరిగి పెన్షన్లు పంపిణీ చేయాలని కలెక్టర్‌ను కలిసి టిడిపి నేతలు వినతిపత్రం అందజేశారు. నియోజకవర్గాల్లోనూ ఇదే తరహా కార్యక్రమాలు చేపట్టారు. మరోవైపు ప్రచారం కూడా ఊపందుకుంటోంది. అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ సాంప్రదాయకంగా ఏటా ప్రారంభించే మక్కెనవారిపాలెం నుంచి ప్రచారం మొదలుపెట్టారు. మిగతా అభ్యర్థులూ ప్రచారంలో ఉన్నారు. ఒంగోలులో వైసిపి అభ్యర్థి, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి, తెలుగుదేశం అభ్యర్థి దామచర్ల జనార్దన్ ప్రచారంలో ఉన్నారు. వారి కుటుంబీకులూ వార్డుల్లో ప్రచారం చేస్తున్నారు. దర్శిలో వైసిపి అభ్యర్థి బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి ఇప్పటికే ఒక దశ ప్రచారం పూర్తి చేశారు. తెలుగుదేశం అభ్యర్థిగా రంగంలోకి దిగుతున్న గొట్టిపాటి లక్ష్మి తరపున ఆమె వర్గీయులు ఇప్పటికే వ్యూహాత్మక భేటీలు నిర్వహిస్తున్నారు. అద్దంకి, పర్చూరు, గిద్దలూరు, కనిగిరి నియోజకవర్గాల్లో తెలుగుదేశంలోకి భారీగా చేరికలు నడుస్తున్నాయి. వైపాలెం మార్కాపురం నియోజకవర్గాల్లో రెండు పార్టీల అభ్యర్థులు గ్రామాల్లో క్షణం తీరిక లేకుండా తిరుగుతున్నారు. కొండపిలో మంత్రి ఆదిమూలపు సురేష్, తెలుగుదేశం అభ్యర్థి డాక్టర్ వీరాంజనేయస్వామి ముమ్మరంగానే ప్రచారం చేస్తున్నారు. సంతనూతలపాడులో తెలుగుదేశం అభ్యర్థి బిఎన్ విజయకుమార్ ఈసారి గెలుపే ధ్యేయంగా పావులు కదుపుతున్నారు. మంత్రి మేరుగ నాగార్జున గెలుపు కోసం తీవ్రంగానే ప్రయత్నం చేస్తున్నారు. ఒంగోలులోనూ చేరికలు కొనసాగుతున్నాయి. ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి సమీకరణలపై దృష్టి సారించారు. ఆయన కుమారుడు రాఘవరెడ్డి కూడా నియోజకవర్గాల్లో విస్తృతంగా పర్యటిస్తున్నారు. వ్యూహాత్మక ▶ 2లో

కలెక్టర్‌కు అర్జీ ఇస్తున్న కూటమి నాయకులు

ఇంటి వద్దే పింఛన్ అందించండి..

- ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలి
- కలెక్టర్‌కు కూటమి నేతల వినతి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

జిల్లాలోని వృద్ధులు, వికలాంగులు, ఇతర పెన్షన్ లబ్దిదారులకు ఇంటి వద్దే పెన్షన్లు అందించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఏఎస్.దినేష్‌కుమార్‌ను టిడిపి–జనసేన–బిజెపి కూటమి నేతలు కోరారు. స్థానిక కలెక్టర్ ఛాంబర్‌లో ఈ విషయమై కూటమి నేతలు వినతిపత్రం అందజేశారు. కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఇచ్చిన ఆదేశాల మేరకు సచివాలయ సిబ్బంది ద్వారా పెన్షన్ అందజేస్తామని, వాలంటీర్లు పంపిణీ చేయకుండా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. అనంతరం పాత్రికేయులతో టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధనరావు మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న నేపథ్యంలో నేరుగా నగదు పంపిణీ చేసే కార్యక్రమాల నుండి వాలంటీర్ వ్యవస్థను తప్పిస్తూ ఎన్నికల కమిషన్ ఆదేశాలు జారీ చేసిందన్నారు. వారికి ప్రభుత్వం అందించిన సెల్ ఫోన్లు, సిమ్ కార్డులు తక్షణమే స్వాధీనం చేసుకోవాలని ఆదేశించిందన్నారు. ఈ నేపథ్యంలో పెన్షన్లను సచివాలయ సిబ్బంది ద్వారా పంపిణీ చేయనున్నట్లు ఆదేశాలిచ్చారన్నారు. ఆ పెన్షన్లను సచివాలయ సిబ్బంది ద్వారా ఇళ్ల వద్దనే పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఉన్న సచివాలయ సిబ్బంది, గ్రామ కార్యదర్శుల సేవలను వినియోగించుకుని లబ్దిదారులకు ఇళ్ల వద్దనే అందించాలని కోరారు. అదేవిధంగా ఎన్నికల కమిషన్, తెలుగుదేశం పార్టీ ద్వారానే పెన్షన్ నగదు పంపిణీ ఆగిపోయిందని చెప్పటం విడ్డూరంగా ఉందన్నారు. ఖజానాలో ▶ 2లో

ఎస్‌పి పరమేశ్వరరెడ్డి బదిలీ

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ప్రకాశం జిల్లా ఎస్‌పి పి.పరమేశ్వరరెడ్డిని బదిలీ చేస్తూ కేంద్ర ఎన్నికల సంఘం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. బదిలీ అయిన ఎస్‌పిని ఎన్నికలు పూర్తయ్యే వరకు విధులలో ఉండకూడదని ఈసీ ఆదేశాలు జారీ చేసింది. బదిలీ అయిన ఎస్‌పి తమ కింది వారికి తక్షణం బాధ్యతలు అప్పగించి తప్పుకోవాలని ఆదేశాలు ఇచ్చింది. ఇటీవల ప్రజాగళం సభకు జనాల్ని తరలించారనే కారణంతో గిద్దలూరులో టిడిపి కార్యకర్త మున్నెయ్య హత్యకు గురైన సంగతి తెలిసిందే. ఈ కేసు విచారణ సక్రమంగా చేపట్టకపోవటం శాంతిభద్రతల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించారనే ఫిర్యాదు ఆధారంగా జిల్లా ఎస్‌పిపై ఎన్నికల సంఘం బదిలీ వేటు వేసినట్లు సమాచారం. ప్రకాశం జిల్లా ఎస్‌పిగా కేంద్ర ఎన్నికల సంఘం ఎవరినీ నియమించలేదు. బదిలీ అయిన ఎస్‌పి స్థానంలో కొత్తవారి భర్తీకి ముగ్గురు అధికారులతో ప్యానల్‌కు పంపాలని కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసింది.

మాట్లాడుతున్న అగర్వాల్

వ్యవసాయ సాంకేతికత అన్నదాత చెంతకు చేరాలి

'వ్యవసాయ విద్య' డిప్యూటీ డైరెక్టర్ జనరల్ ఆర్.సి.అగర్వాల్

▶ 6లో

రూ.70 వేలు లంచం తీసుకుంటూ..

ఏసీబీకి పట్టుబడ్డ టంగుటూరు ఎస్ఐ

ఏసీబీకి చిక్కిన టంగుటూరు ఎస్ఐ నాగేశ్వరరావు

ప్రజాశక్తి-టంగుటూరు

రూ.70 వేలు లంచం తీసుకుంటూ.. టంగుటూరు ఎస్ఐ ఎ.నాగేశ్వరరావు ఏసీబీ వలకు చిక్కిన ఘటన మంగళవారం జరిగింది. మండలంలోని కాకుటూరువారిపాలెం గ్రామానికి చెందిన కొమ్మినేని శ్రీనివాసరావు గ్రామంలో అధికార పార్టీకి చెందిన ఓ వ్యక్తి అక్రమంగా బ్యారన్ నిర్మిస్తుండటంపై అధికారులకు ఫిర్యాదు చేశారు. ఆక్రమణదారుడు అధికార పార్టీ నాయకుడు కావడంతో సంబంధిత బోర్డు అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ వారు పట్టించుకోలేదు. దీంతో శ్రీనివాసరావు ఎస్ఐ వద్దకు వెళ్లి.. ఆక్రమణ దారుడిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. అధికార పార్టీకి చెందిన నాయకుడు అయినందున ఆయనపై చర్యలు తీసుకోవడం ఇబ్బందేనని, అయినా రూ.లక్ష ఇస్తే చర్యలు ▶ 2లో

ఊపందుకున్న ప్రచారం

(మొదటిపేజీ తరువాయి)

భేటీలు జరుపుతున్నారు. మొన్నటివరకూ ఆయన పాలపక్షంలో ఉన్నారు. ఎంపీగా ఉన్నప్పుడు వారి వెంట ఉన్న కీలక నేతలను రాబట్టుకునే పనిలో ఉన్నారు. అన్ని నియోజకవర్గాల్లో తమవారితో మంతనాలు సాగిస్తున్నారు. తమ వైపు తిప్పుకునే యత్నాలు చేస్తున్నారు. పార్టీలోకి చేరికలను ప్రోత్సహిస్తున్నారు. మాగుంట వైపు ఆయనతో సన్నిహితంగా ఉన్న నేతలు అందరూ వస్తున్నారు. పశ్చిమప్రాంతంపై ఎక్కువగా కేంద్రీకరించారు. ఇక్కడ బలమైన సామాజికవర్గం నుంచి ఓట్లు రాబట్టుకునే పనిలో ఉన్నారు. మార్కాపురం అభ్యర్థి కందుల నారాయణరెడ్డి, కనిగిరిలో ఉగ్రనరసింహారెడ్డి, గిద్దలూరులో అశోక్‌రెడ్డి తదితరులు తమ సామాజికవర్గం ఓట్లు బ్యాంకుపైనే దృష్టి సారించారు. ఇందుకోసం వ్యూహాత్మకంగానే పనిచేస్తున్నారు. వైసిపి అభ్యర్థులు కేవలం జగన్ బొమ్మపైనే ఆశలు పెట్టుకున్నారు. సంక్షేమ పథకాలు గట్టెక్కిస్తాయనే ఆశతో ఉన్నారు. ఇక తెలుగుదేశం నేతలు ప్రభుత్వం మారుతుందనే ప్రచారం వ్యూహాత్మకంగా నియోజకవర్గాల్లో తీవ్రతరం చేస్తున్నారు. నియోజకవర్గాల్లో పోరు తీవ్రమవుతోంది. అన్ని రకాలుగా ప్రయోగాలు మొదలుపెట్టారు. చేరికలపై తెలుగుదేశం నేతలు ఎక్కువగా దృష్టి పెట్టారు. వైసిపి నుంచి మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి బయట నియోజకవర్గాల్లోకి రాలేదనే చర్చ సాగుతోంది. అందరూ నియోజకవర్గాలు మారారు. ప్రచారం కంటే ముందు మండల నేతలను దారికి తెచ్చుకునే దానిపైనే దృష్టి సారించారు. కొన్ని నియోజకవర్గాల్లో వైసిపి అభ్యర్థులు ప్రచారంలో ముందంజలో ఉండగా.. కొన్నిచోట్ల తెలుగుదేశం అభ్యర్థులున్నారు. వైసిపి నుంచి ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డి కొత్తగా ఇక్కడ బరిలోకి దిగుతున్నారు. ఆయన ఎమ్మెల్యే అభ్యర్థులపైనే ఆధారపడి ప్రచారం సాగిస్తున్నారు. జిల్లాలో నియోజకవర్గాల్లో మండల నేతలతో పరిచయాలు లేనందున ఆయన అంతా అభ్యర్థులపైనే ఆధారపడ్డారు. వారితోనే వ్యూహం నడుపుతున్నారు. ఏదేమైనా నియోజకవర్గాల్లో ఎన్నికల వ్యూహాలు, సమ్మేళనాలు, వ్యూహాత్మక భేటీలు, చేరికలతో రాజకీయ శిబిరాలు వేడెక్కుతున్నాయి. గెలుపే లక్ష్యంగా రెండు పార్టీల అభ్యర్థులూ ముందుకు సాగుతున్నారు.

ఇంటి వద్దే పింఛన్ అందించండి..

(మొదటిపేజీ తరువాయి)

నిధులు లేకపోవటంతోనే పింఛన్ల పంపిణీ ఆలస్యమవుతుందని, టిడిపిపై బురద చల్లే ప్రయత్నం మానుకోవాలని హితవు పలికారు. టిడిపి జిల్లా అధ్యక్షులు నూకసాని బాలాజీ మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది, గ్రామ కార్యదర్శులతో పింఛన్లు పంపిణీ చేయించకపోవడానికి నిధుల కొరతే కారణమని, ఎన్నికల కమిషన్, తెలుగుదేశం పార్టీ కాదని విమర్శించారు. పింఛన్ల సొమ్ముతో పాటు ప్రభుత్వ నిధులు రూ.13 వేల కోట్లు తన సొంత కాంట్రాక్టర్లకు జగన్ రెడ్డి దోచిపెట్టి.. ఎన్నికల లబ్ధి కోసం దుష్ప్రచారం చేయడం దుర్మార్గమన్నారు. తన దుర్మార్గాన్ని కప్పిపెట్టుకోవడానికి జగన్ రెడ్డి ఎన్నికల కమిషన్, నిమ్మగడ్డ రమేష్ కుమార్, టిడిపిపై దుష్ప్రచారం చేస్తున్నాడన్నారు. ఖజానాలో నిధులు లేకపోవడంతో జగన్ రెడ్డి ఏప్రిల్ ఒకటి నుంచి పెన్షన్లు పంపిణీ చేయాలని ఆదేశాలు జారీ చేయలేదన్నారు. టిడిపి అధికారంలోకి రాగానే ఇంటి వద్దకే నెలకు రూ.4 వేలు పెన్షన్ అందిస్తుందని తెలిపారు. జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్ మాట్లాడుతూ సిఎం జగన్ రెడ్డికి పింఛన్లు పంపిణీ చేయటం చేతకాక ఓటమి భయంతోనే తెలుగుదేశం పార్టీపై బురద చల్లుతున్నారన్నారు. పెన్షన్‌దారులకు ఇంటి వద్దనే పింఛన్ పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు కామేపల్లి శ్రీనివాసరావు, కొఠారి నాగేశ్వరరావు, దాయనేని ధర్మ, వి.శేషంరాజు, సోమినేని రవీంద్ర, మొగల్ కాలేషా బేగ్, బండారు మదన్, తాతా ప్రసాద్, బెల్లం సత్యనారాయణ, ఆత్మకూరి బ్రహ్మయ్య, కండె శ్రీనివాసులు, బిజెపి జిల్లా అధ్యక్షులు పివి శివారెడ్డి, నాయకులు యానం చిన్నయోగయ్య యాదవ్, పివి కృష్ణారెడ్డి, శగ్గం శ్రీనివాసరావు, డి.శివాజీ యాదవ్, రాయపాటి అజయ్, పి.మోజెస్, పి.తిరుమల, పెట్లూరి ప్రసాదరావు, చాపల హరికృష్ణ, జనసేన పార్టీ నగర అధ్యక్షులు మలగా రమేష్, చిట్టెం ప్రసాద్, కళ్యాణ్ ముత్యాల, కూటమి నేతలు పాల్గొన్నారు.

ఓటు హక్కును విజ్ఞతతో వినియోగించుకోవాలి

ప్రజాశక్తి-చీరాల

ఎన్నికల్లో ప్రజలందరూ విజ్ఞతతో ఆలోచించి ఓటు హక్కును వినియోగించుకోవాలని హైమా హాస్పటల్ అధినేత డాక్టర్ గుంటుపల్లి సుబ్బారావు అన్నారు. చీరాలలోని ఆంధ్రప్రదేశ్ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయంలో ఓటు హక్కు ప్రాధాన్యతపై మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఎలక్టోరల్ బాండ్స్, ఎన్ఆర్‌సి, సిఎఎ అంశాలపై చర్చా వేదిక నిర్వహించారు. వర్తమాన రాజకీయాల్ని అర్థం చేసుకొని విజ్ఞతతో ఓటు వేయాలని న్యాయవాది సిహెచ్ మస్తాన్ రావు కోరారు. సామాజిక చైతన్య సదస్సులో భాగంగా ఆంధ్రప్రదేశ్

లాయర్ మస్తాన్‌రావును సన్మానిస్తున్న ప్రతినిధులు

సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ చీరాల కార్యాలయంలో జరిగిన అవగాహన సదస్సు చీరాల అసోసియేషన్ అధ్యక్షులు గాదె హరిహరరావు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న మస్తాన్‌రావు సిఎఎ, ఎన్ఆర్‌సి న్యాయపర అంశాలపై వివరించారు. ఈ కార్యక్రమానికి సమన్వయకర్తగా వ్యవహరించిన ఊరూరా జన విజ్ఞానం రాష్ట్ర నాయకులు కోట వెంకటేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ ఎలక్ట్రోల్ బాండ్స్ గురించి వివరిస్తూ నేటి క్విడ్‌ప్రోకో రాజకీయాల్ని పౌర సమాజం తిరస్కరించాలన్నారు. సదస్సులో రాష్ట్ర హేతువాద సంఘం అధ్యక్షులు సింహాద్రి యల్లమందారెడ్డి, సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ కార్యదర్శి ఏ రామారావు, డాక్టర్ హైమా సుబ్బారావులు చీరాల అభివృద్ధిపై ప్రసంగించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి సిహెచ్ మస్తాన్‌రావును శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏ నాగభద్ర వీరాచారి, ఊటుకూరి వెంకటేశ్వర్లు, వడలి రాధాకృష్ణ, బత్తుల బ్రహ్మారెడ్డి పాల్గొన్నారు.

ఎంపిడిఒకు అర్జీ ఇస్తున్న టిడిపి నేతలు

లబ్ధిదారులను ఇబ్బందులు పెడుతున్నారు..

ఎంపిడిఒకు టిడిపి నేతల వినతి

ప్రజాశక్తి-చీరాల

వైసీపీ ప్రభుత్వం గత రెండు రోజుల నుంచి వృద్ధుల, వితంతు, వికలాంగులకు పెన్షన్లు గత రెండు రోజుల నుంచి పంపిణీ చేయకుండా జాప్యం చేస్తున్న లబ్ధిదారులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలుగుదేశం పార్టీ నాయకులు అన్నారు. మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఈ విషయమై ఎంపీడీవోను కలిసి పింఛన్‌దారుల సమస్యలను, ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి గురించి వివరించి ప్రభుత్వ విధానాన్ని నిరసిస్తూ మండల పరిషత్ కార్యాలయంలో టిడిపి అభ్యర్థి మద్దులూరి మాలకొండయ్య ఆదేశాల మేరకు ఆమెకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పింఛన్ల పంపిణీ విషయంలో టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబుపై దుష్ప్రచారం చేస్తూ వైసిపి ఆడిస్తున్న నాటకానికి తెరదించాలని అన్నారు. త్వరగా పంచాయతీ, సచివాలయ సిబ్బంది ద్వారా పెన్షన్లు పంపిణీ చేయాలన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల పార్టీ అధ్యక్షులు గంజి పురుషోత్తం వేటపాలెం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొగ్గుల పార్థసారథి తెలుగుదేశం పార్టీ నాయకులు అడ్డగడ్డ రామయ్య, తేలప్రోలు నాగేశ్వరరావు, కీర్తి ప్రసాద్, పావులూరి రవీంద్ర పాల్గొన్నారు.

రూ.70 వేలు లంచం తీసుకుంటూ..

(మొదటిపేజీ తరువాయి)

తీసుకుంటానని ఎస్ఐ డిమాండ్ చేశారు. ఈ కేసు విషయంలో ఎస్ఐ నాగేశ్వరరావుకు రూ.70 వేలు లంచం ఇచ్చేలా ఒప్పందం కుదుర్చుకున్నారు. లంచం సొమ్మును మంగళవారం టంగుటూరులోని ఎస్ఐ నాగేశ్వరరావు నివాసం ఉంటున్న చెల్లెమ్మ తోట వద్దకు వెళ్లి ఇవ్వగా శ్రీనివాసరావు ఇస్తుండగా అక్కడే మాటు వేసిన ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఎస్ఐపై కేసు నమోదుచేసినట్లు ఏసీబీ అధికారులు తెలిపారు.

అప్పటివరకు ఎస్‌పితో ఉండి..

శింగరాయకొండ: ఎస్పీ పి.పరమేశ్వర్‌రెడ్డి మంగళవారం చెక్ పోస్ట్ తనిఖీల నిమిత్తం శింగరాయకొండకు వచ్చారు. శింగరాయకొండ పోలీస్ స్టేషన్ సర్కిల్ కార్యాలయంలో తనిఖీల సమయంలో కూడా టంగుటూరు ఎస్ఐ నాగేశ్వరరావు ఎస్పీ పక్కనే ఉన్నారు. ఎస్పీ మధ్యాహ్నం రెండు గంటల ప్రాంతంలో శింగరాయకొండ నుంచి ఒంగోలుకు వెళ్లారు. అనంతరం ఎస్ఐ వస్తున్న పోలీసు జీబు జాతీయ రహదారిపై రేపేరుకు వచ్చింది. ఆ జీబును అక్కడే వదిలేసిన ఎస్ఐ తన సొంత కారులో సిఐ నిర్వహించే మీటింగ్‌కు వస్తున్నారు. ఈ సమయంలో ఏసీబీ అధికారుల సూచనల మేరకు ఫిర్యాదుదారు శ్రీనివాసరావు ఎస్ఐ నాగేశ్వరరావుకు ఫోన్ చేశారు. మీరు అడిగిన రూ.70 వేలు తెచ్చానని చెప్పారు. దీంతో ఎస్ఐ వెంటనే కారును వెనక్కి తిప్పి.. చెల్లెమ్మ తోట వద్దకు వెళ్లి.. లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. ఇటీవల కాలంలో కొండపి నియోజకవర్గంలో కొండెపి ఎస్ఐ రామకృష్ణ, టంగుటూరి ఎస్ఐ కె.నాగేశ్వరరావు ఏసీబీ వలకు చిక్కడం పోలీసు వర్గాల్లో చర్చనీయాంశమైంది.

CHANGE OF NAME

I,Chanti Lakshmi Bhavani (old name), w/o Eda venkata Reddy, R/o.D-NO.5-65 Nuthalapadu, Bapatla. 523169. Changing my name from chanti lakshmi Bhavani (old name) to EDA LAKSHMI BHAVANI (New name) Hence forth I am being called EDA LAKSHMI BHAVANI for all Purposes.

మహారాజశ్రీ అద్దంకి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A No : 351/2016

O.S No : 51/1997

ముద్దపాటి అప్పారావు వగైరా .. పిటీషనర్స్/వాదులు

V/s

ముద్దపాటి కాశయ్య వగైరా

.....రెస్పాండెంట్స్/ ప్రతివాదులు

To

R12) నాదెండ్ల శివప్రసాద్ తండ్రి నారయ్య

R13) నాదెండ్ల హరిబాబు తండ్రి నారయ్య

R14) ముద్దపాటి రజని భర్త బ్రహ్మయ్య అందరూ కొప్పోలు గ్రామం, ఒంగోలు మండలం

పై నెంబర్ పిటిషన్ లో పిటిషనర్స్ మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపించినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు పేపర్ ప్రకటన ద్వారా నోటీసు జారీ నిమిత్తం వాయిదా 18-04-2024 తేదికి వేసియున్నారు. ఆరోజు ఉదయం గం.10.30 ని.లకు మీరు స్వయంగా గాని, వకీల్ ద్వారా గాని హాజరు పడి మీ ఆక్షేపణలు తెలియ పరచుకోగలరు.లేనియెడల పిటిషన్ మీ పరోక్షమందు తీర్మానించబడునని తెలియపరచ డమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

అద్దంకి 27-3-24 — కరి రామకృష్ణారావుB.A, LLB పిటిషనర్స్ తరుపున అడ్వకేట్

పబ్లిక్ నోటీసు

నా క్లయింటు మహమ్మద్ రుస్తుం, R/o. చీమకుర్తి గ్రామం మరియు మండలం, ప్రకాశం జిల్లా అనువారి నుండి తగు సమాచారం పొంది యావన్మందికి తెలియజేయునది ఏమనగా నా క్లయింట్‌కు చీమకుర్తి మండలం, బండ్లమూడి గ్రామ పంచాయతి ఏరియా, కందూరివారి అగ్రహారం గ్రామ సర్వే నెం.71/1,71/3 నందు219.36 చదరపు గజాల స్థలము కలదు. సదరు ఆస్తికి సంబంధించిన లింకు దస్తావేజు చీమకుర్తి సబ్ రిజిష్టార్ డాక్యుమెంట్ నెం. 607/2011 తేదీ 19-02-2011 ను జిరాక్స్ కాపీలు తీసుకొను క్రమంలో చీమకుర్తి బస్ స్టాండ్ సెంటర్ నందు తేదీ 20-03-2024 న పోగొట్టుకోవడమైనది. ఎంత వెదికినా దొరకలేదు. కావున ఈ పబ్లిక్ నోటీస్ ద్వారా యావన్మందికి తెలియజేయునది ఏమనగా సదరు పై చెప్పబడిన దఖలు దస్తావేజు నెం. 607/2011, తేదీ 19-02-2011 ఎవరికైనా దొరికిన ఎడల ఈ నోటీస్ తేదీ నుండి 7 రోజులలోపు నా క్లయింట్ ను వారి మొబైలు (09666198624) ద్వారా సంప్రదించి గాని లేదా ఈ క్రింది చిరునామాలో సంప్రదించి అయినా ఇవ్వవలసి నదిగా కోరడమైనది.

ఇట్లు
గల్లా గాంధీ, అడ్వకేట్ & నోటరీ,
జిల్లా కోర్టు ఎదురు, ఒంగోలు,
సెల్ నెం. 9948736955

హైమా హాస్పటల్ అధినేత

డాక్టర్ గుంటుపల్లి సుబ్బారావు

ఒంగోలు 1 వ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు

OS No : 527/16

Between

కందిమళ్ళ శాంతి ... వాది

వర్సెస్

గుద్దేటి ఆదిలక్ష్మి (డైడ్)&2 అదర్స్ ...ప్రతివాదులు

To

3వ ప్రతివాది
గుద్దేటి రమణమ్మ, భర్త సునీల్,
అగ్రహారం గేటు, ఒంగోలు

నోటీసు

పై నెంబరు దావాలో మూడవ ప్రతివాది అయిన మీకు దావా నోటీసు నిమిత్తం పై కోర్టు వారు తేదీ: 04-04-2024కు వాయిదా వేసిఉన్నారు సదరు వాయిదా రోజున ఉదయం 10 గంటల 30 నిమిషాలకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని లేదా లాయరు గారి ద్వారా గాని పై కోర్టులో హాజరై మీకు గల ఆక్షేపణలు ఏమైనా ఉన్నాయెడల తెలుపుకొనవలెయును లేనియెడల మీ పరోక్షముగా తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియపరచడ మైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు మేరకు //

ఇట్లు
మద్దాళి శ్రీధర్
అడ్వకేట్, ఒంగోలు
ప్రకాశం జిల్లా

బాపట్ల ప్రిన్సిపల్ సీనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో

ఓ.యస్. 14/2023

యక్కల వెంకటేశ్వర్లు .... వాది

వర్సెస్

ఆరి రంగనాథ్ ... ప్రతివాది

టు,

ఆరి రంగనాథ్, తండ్రి : ఆరి శ్రీనివాసరావు, ఆర్/ఓ, ములుకుదురు గ్రామం, పొన్నూరు మండలం, గుంటూరుజిల్లా. అను వారికి

పై నెంబరున వాది వద్ద మీరు తీసుకున్న బాకీకి హామీగా వుంచిన తాకట్టు దస్తావేజు తేది. 17-10-2020 బకాయి వసూలు నిమిత్తం మీపై దావా చేయగా మీరు నోటీసు నిమిత్తం ది. 23-4-2024 ఉదయం 10-30 గం.లకు పై కోర్టులో వాయిదా వున్నందున మీరు స్వయంగా గానీ, లేక వకీలు ద్వారా గానీ పై కోర్టువారి ఎదుట హాజరై తమ ఆక్షేపణలు తెలుపుకొనని యెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

(కోర్టువారి అనుమతితో)

వాయిదాతేదీ : 23-4-2024

ఇట్లు
పులిపాక రఘురామ్,
న్యాయవాది, బాపట్ల.
బాపట్ల
ది.29-3-2024
సెల్ : 9849744524.

కందుకూరు సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

E.P.No.49/2023

O.S.No.18/2012

కాట్రగడ్డ సరస్వతి – DHR / Plaintiff

Vs

తానికొండ వరప్రసాద రావు – JDR /Defendant

నోటీసు

To,
తానికొండ వరప్రసాదరావు, S/o కోటయ్య,
R/o. పచ్చవ గ్రామం & (పోస్ట్),
జరుగుమల్లి మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు అమలు దావా పిటిషన్‌లో ఆర్డరు 21 రూలు 54 C.P.C. ప్రకారము J.D.R. అయిన మీకు నోటీసు నిమిత్తము శ్రీ కందుకూరు సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో **తేది: 26-04-2024** న వాయిదా వేసియున్నందున ఆరోజు **ఉదయం గం॥10-30 లకు** స్వయముగా గానీ అడ్వకేటు ద్వారా కానీ శ్రీ కోర్టు వారి యెదుట హాజరు కావలసినదిగా కోరడమైనది. లేని యెడల మీ పరోక్షమున మీ కేసు తీర్మానించబడును.

ఇట్లు
బెజవాడ క్రిష్టయ్య చౌదరి
అడ్వకేట్
కందుకూరు – 523105
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

ప్రజాశక్తి 3
బుధవారం 3 ఏప్రిల్ 2024

టిడిపిలో చేరిక

చీమకుర్తి : మండల పరిధిలోని పల్లామల్లి దళిత కాలనీకి చెందిన 25 కుటుంబాల వారు మంగళవారం టిడిపిలో చేరారు. టిడిపి సంతనూతలపాడు నియోజక వర్గ అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే బిఎన్. విజయకుమార్ సమక్షంలో వారు పార్టీలో చేరారు. విజయకుమార్ వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి బాపట్ల పార్లమెంట్ఉపాధ్యక్షులు మన్నం ప్రసాదు,వజ్జా సుబ్బారావు, మండల అధ్యక్షుడు జి. రాఘవరావు, కార్యదర్శి వెల్లుల శ్రీను, నాయకులు యడ్లపల్లి రామబ్రహ్మం, రావిపాటి రాంబాబు,ఉన్నం సుబ్బారావు, నాయకులు కరిచేటి వెంకటేశ్వర్లు, అన్నంనేని రాఘవయ్య, తెళ్ల వెంకటేశ్వర్లు, అంకయ్య, మేడిబోయిన శ్రీనివాసరావు, గుమ్మడి చంద్, హరిబాబు, చిరంజీవి, రాఘవేంద్ర, బ్రహ్మయ్య, శేషు, గురవమ్మ తదితరులు పాల్గొన్నారు.

కంభం రూరల్ : కంభం పట్టణంలోని అంకాలమ్మ తిప్పవీధికి చెందిన 17 కుటుంబాల వారు మంగళవారం టిడిపిలో చేరారు. టిడిపి పట్టణ మహిళా అధ్యక్షురాలు తోట మహాలక్ష్మి, తోట శ్రీనివాసులు, ఓబుల్ రెడ్డి మాధవ ఆధ్వర్యంలో టిడిపి గిద్దలూరు నియోజక వర్గ అభ్యర్థి ముత్తుముల అశోక్ రెడ్డి సమక్షంలో వారు పార్టీలో చేరారు. అశోక్‌రెడ్డి వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అభినందనలు

యర్రగొండపాలెం : స్థానిక కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో ఐదో తరగతి చదువుతున్న బాణావత్ అవినాష్ నాయక్, గోదేశి వినిల్‌రాజు అనే విద్యార్థులు జవహర్ నవోదయ విద్యాలయంలో ఆరో తరగతిలో ప్రవేశానికి అర్హత సాధించినట్లు పాఠశాల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణ, స్కూల్ ఇన్‌ఛార్జి రెహమాన్ తెలిపారు.ఈ సందర్భంగా ఆ విద్యార్థులను ఉపాధ్యాయులు, కుటుంబ సభ్యులు, గ్రామస్తులు అభినందించారు.

ఇంటింటి ప్రచారం

హనుమంతునిపాడు : టిడిపితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని ఆ పార్టీ మండల అధ్యక్షుడు సానికొమ్ము తిరుపతిరెడ్డి తెలిపారు. మండల పరిధిలోని మహమందాపురం గ్రామంలో సూపర్ సిక్స్ పథకాలపై ఇంటింటి ప్రచారం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి ఉడుముల సుబ్బారెడ్డి, గాయం రామిరెడ్డి, చీకటి వెంకటసుబ్బయ్య, భూసి చినకోటిరెడ్డి,ఉప సర్పంచి కత్తి కిషోర్,రాజా రామిరెడ్డి, సుమిత్ర తిరుపతిరెడ్డి, జట్టబోయిన గంగరాజు, తదితరులు పాల్గొన్నారు.

సిఎస్ పురం : టిడిపి తోనే రాష్ట్ర అభివద్ధి సాధ్యమవుతుందని టిడిపి నాయకుడు నాగిశెట్టి చిన మాలకొండయ్య తెలిపారు. మండల పరిధిలోని చింతపూడి పంచాయతీలో సూపర్ సిక్స్ పథకాలపై ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ముప్పాల నరసింహరాజు పసుపులేటి గురు కష్ణ, షేక్ అబ్దుల్లా, కె.వెంకట కొండయ్య పాల్గొన్నారు.

నిజాయతీ చాటుకున్న ఉపాధ్యాయులు

చీమకుర్తి : ఓప్రయివేటు పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు తమ నిజాయతీని చాటుకున్నారు. అందిన వివరాల ప్రకారం... ఓ ప్రైవేటు పాఠశాలలో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న షేక్ మహబూబ్‌బాషా, కాలేషా నగదు తీసుకునేందుకు సోమవారం రాత్రి ఆంధ్రా బ్యాంకు ఏటిఎం వద్ద వెళ్లారు. ఏటిఎం లోపల సిడిఎం మిషన్ డోరు తెరుసుకొని అందులో రూ.15,400 నగదు ఉండటాన్ని గుర్తించారు. ఆ నగదును తీసుకెళ్లి ఆంధ్రాబ్యాంకు మేనేజర్ లక్ష్మణ్‌కు అందజేశారు. దొరికిన నగదు అందజేసి నిజాయతీ చాటుకున్న ఉపాధ్యాయులు షేక్‌మహబూబ్,కాలేషాను పలువురు అభినందించారు.

పేదల సంక్షేమానికి కృషి

ప్రజాశక్తి -హనుమంతునిపాడు

పేదల సంక్షేమమే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయమని మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి తెలిపారు. మండల పరిధిలోని ఉమ్మనపల్లి, ఉసలపల్లి గ్రామాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షుడు యక్కంటి శ్రీనివాసరెడ్డి, యూత్ అధ్యక్షుడు భవనం కష్టారెడ్డి, ఆదినారాయణ రెడ్డి, సర్పంచుల సంఘం అధ్యక్షుడు మధుసూదన రెడ్డి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కస్తాల బాలాజీ, బీసీ నాయకుడుతెల్లగడ్డ వెంకట్రావు, ఎంపిటిసి తానిగుండాల తిరుపతిరెడ్డి, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చిన్నమస్తాన్‌కు సతీవియోగం

ప్రజాశక్తి -కనిగిరి:

కనిగిరి మున్సిపల్ మాజీ చైర్మన్ షేక్ చిన్న మస్తాన్‌కు స వియోగం కలిగింది. ఆయన భార్య షేక్ ముంతాజ్ బేగం (52) అనారోగ్యంతో సోమవారం రాత్రి కన్నుమూశారు. ఆమె కొంతకాలంగా అనారోగ్యంగాతో బాధపడతూ హైదరాబాద్ లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. ముంతాజ్ బేగం భౌతికాయాన్ని కనిగిరిలోని ఎమ్మెస్సార్ రోడ్ లోని స్వగహానికి తీసుకొచ్చారు. మృతురాలికి భర్త చిన్న మస్తాన్, ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. ముంతాజ్ బేగం మృతదేహాన్ని మాజీ ఎమ్మెల్యే, టిడిపి అభ్యర్థి ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, వైసిపి అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్, కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, జడ్‌పిటిసి కస్తూరి రెడ్డి, అంజుమన్ కమిటీ మాజీ అధ్యక్షుడు షేక్ అహ్మద్ లతీఫ్, రాజకీయ నాయకులు, వ్యాపారులు ,వైద్యులు, న్యాయవాదులు సందర్శించి నివాళు లర్పించారు. కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు.

నివాళులర్పిస్తున్న దద్దాల నారాయణ యాదవ్

సాదాసీదాగా మండల సమావేశం

ప్రజాశక్తి -కురిచేడు

ఎన్నికల కోడ్ అమలులో ఉండటంతో ఎన్నికల నియమావళి ప్రకారం మండల సర్వ సభ్య సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఎంపిపి బెల్లం కోటేశ్వరమ్మ అధ్యక్షతన ఈ సమావేశం నిర్వహించారు. సమావేశంలో పాల్గొన్న అధికారులు ఎన్నికల నియమావళికి లోబడి తమ తమ విభాగాలకు చెందిన సమాచారాన్ని సభ ముందు ఉంచారు. ఈ సభలో ఎలాంటి చర్చలు జరుపుకుండా సాదాసీదాగా ముగించారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి నుసుం వెంకట నాగిరెడ్డి, ఎంపిడిఒ సీతారామయ్య, తహశీల్దారు సుధాకర్, వివిధ శాఖల అధికారులు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిడిఒ సీతారామయ్య

పశు యాజమాన్య పద్ధతులపై అవగాహన

ప్రజాశక్తి-మద్దిపాడు

వేసవి నేపథ్యంలో పశువులు వీలైనంత చల్లని ప్రదేశాల్లో ఉండేలా చూడాలని పశు సమర్ధక శాఖ సంయుక్త సంచాలకులు డాక్టర్ కె. బేబీ రాణి చెప్పారు. మండల పరిధిలోని బూరేపల్లిలో రోడ్డు భద్రత, వేసవిలో పశు యాజమాన్య పద్ధతులపై అవగాహన సదస్సు మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పశువులు రోడ్డు దాటుతున్నప్పుడు వెలుతురు ఉన్న సమయంలోనే జాగ్రత్తగా దాటించాలన్నారు. పశువుల మందకు ముందు వెనక మనుషులు ఉండి స్టాఫ్ బోర్డ్స్ లాంటివి లేదా రేడియం స్టిక్కర్స్ కర్రలకు అంటించి పట్టుకొని తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పశుసంవర్ధక శాఖ ఉపసంచాలకులు డాక్టర్ రమేష్ బాబు మాట్లాడుతూ వేసవిలో పశువులకు వచ్చే వ్యాధులు, వ్యాక్సిన్ వివరాల గురించి రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మద్దిపాడు సహాయ సంచాలకులు డాక్టర్ కె.సుగన్య రావు, దొడ్డవర్పాడు పశు వైద్యురాలు డాక్టర్ మాధవి, పశువుల పెంపకం దారులు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డాక్టర్ బేబిరాణి

ఘనంగా బాలల పుస్తక దినోత్సవం

ప్రజాశక్తి-కొమరోలు

కొమరోలు మండలం అల్లినగరంలోని శ్రీమునగనూరి వెంకటసుబ్బయ్య అండ్ సన్స్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దాసరి గురుస్వామి ఆధ్వర్యంలో కార్పొరేట్ స్థాయిలో ఏర్పాటు చేసిన పాఠశాల గ్రంథాలయంలో అంతర్జాతీయ బాలల పుస్తక దినోత్సవాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు దాసరి గురుస్వామి మాట్లాడుతూ పుస్తక పఠనం లాంటి మంచి అలవాటు మరొకటి లేదని తెలిపారు. పుస్తపఠనం విజ్ఞానంతో పాటు సంస్కారం కూడా నేర్పుతుందన్నారు. విద్యార్థులు చిన్నతనం నుంచే పుస్తక పఠనం అలవాటు చేసుకొనేలా తల్లిదండ్రులు తగు చర్యలు తీసుకోవాలన్నారు. పుస్తకం అమ్మలా లాలిస్తుందని, నాన్నలా ఆదరిస్తుందని, గురువులా హితబోధ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సుజాత, శివరాం ప్రకాష్ ,చంద్రమోహన్, గురువయ్య ,వెంకటేశ్వర్లు, బాలాజీ, రసూల్‌బి, విద్యార్థులు పాల్గొన్నారు.

వెలిగండ్ల : మంచి పుస్తకం ఓ మంచి స్నేహితుడితో సమానమని గుడ్ హెల్ప్ ఫౌండేషన్ చైర్మన్ మంద్రు ప్రవీణ్ కుమార్ తెలిపారు. అంతర్జాతీయ బాలల పుస్తక దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల పరిధిలోని మొగుళ్లూరు జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో సర్వశిక్ష అభియాన్ సహకారంతో గుడ్ హెల్ప్ ఫౌండేషన్, స్పందన ఈదా ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పుస్తక పఠనం పై అవగాహన సదస్సు నిర్వహించినారు. ఈ సందర్భంగా ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ డెన్మార్క్‌కు చెందిన ప్రఖ్యాత బాల సాహిత్య రచయిత హాన్స్ క్రిస్టియన్ ఆండర్సన్ పుట్టినరోజు సందర్భంగా 1967 నుంచి ప్రతి సంవత్సరం ఏప్రిల్ 2న అంతర్జాతీయ బాలల పుస్తక దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పారా లీగల్ వాలంటీర్ గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్, పాఠశాల ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయుడు కోటిరెడ్డి, ఉపాధ్యాయులు, స్పందన ఈదా ఇంటర్నేషనల్ ఫౌండేషన్ జిల్లా కోఆర్డినేటర్ కరాటే మాస్టర్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్యా యత్నం

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

కుటుంబ కలహాల నేపథ్యంలో మనస్తాపం చెందిన ఓ వ్యక్తి మద్యంలో గడ్డి మందు కలుపుకొని తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. ఈ ఘటన మార్టూరులో మంగళవారం చోటుచేసుకుంది పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం .. స్థానిక రామ్ జనార్దన్ కాలనీకి చెందిన పాలపర్తి నరేష్ కుటుంబ కలహాల నేపథ్యంలో మద్యంలో గడ్డిమందు కలుపుకొని తాగాడు. ఈ విషయాన్ని గమనించిన బంధువులు స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. వైద్య చికిత్సకు మద్యం మత్తులో ఉన్న నరేష్ సహకరించలేదు.దీంతో 108 వాహనంలో చిలకలూరిపేట ప్రైవేట్ వైద్యశాలకు తరలించారు.పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బైకును ఢీకొన్న బొలెరో .. వ్యక్తి దుర్మరణం

ప్రజాశక్తి- అద్దంకి

ముందు వెళ్తున్న బైకును బొలెరో ఢీకొన్న ఘటనలో ఓ వ్యక్తి దుర్మరణం చెందాడు. ఈ ఘటన స్థానిక శింగరకొండ రోడ్డులోని విద్యుత్ సబ్ స్టేషన్ సమీపంలో మంగళవారం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో మండల పరిధిలోని ఉప్పలపాడు గ్రామానికి చెందిన గుదె వెంకటేశ్వర్లు (52) అనే వ్యక్తి మృతిచెందాడు. అందిన వివరాల ప్రకారం.. మృతుడు వ్యక్తిగత పనులు కోసం బైకుపై అద్దంకి వస్తున్నాడు. అదే సమ యంలో వెనుక నుంచి వస్తున్న బొలెరో వాహనం ఢీకొంది. దీంతో వెంకటేశ్వర్లుకు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రుడిని వైద్యశాలకు తరలిస్తుండగా మార్గమధ్యలోనే మృతిచెందాడు. వైసిపి అద్దంకి నియోజక వర్గ ఇన్‌ఛార్జి చిన్నహనిమిరెడ్డి ప్రభుత్వ వైద్యశాలలో వెంకటేశ్వర్లు మృతదేహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు. పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పాము కాటుకు విద్యార్థిని మృతి

ప్రజాశక్తి-బాపట్ల

పాము కాటుతో ఓ బాలిక మృతిచెందింది. ఈ ఘటన పిట్టలవానిపాలెం మండలం ఖాజీపాలెం గ్రామపంచాయతీ పరిధిలోని ఎస్‌టి కాలనీలో మంగళవారం చోటు చేసుకుంది. అందిన వివరాల ప్రకారం.. ఎస్‌టి కాలనీకి చెందిన మచ్చ దుర్గ భవాని(12) ఖాజీపాలెం మంతెన సుబ్బరాజు జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 6వ తరగతి చదువుతోంది. ఉదయం అల్పాహారం తీసుకునేందుకు డబ్బుల కోసం బీరువా తెరిచింది. బీరువా కింద దాగివున్న పాము దుర్గా భవాని కాలుపై కాటేసింది. పాము కాటేసిన సంగతి తెలియక ఏదో పురుగు కుట్టిందని అనుకొంది. రెండు గంటల అనంతరం స్నేహితులతో తల తిరుగుతోందని చెప్పింది. దీంతో దుర్గా భవానిని తల్లిదండ్రులకు వద్దకు తీసుకెళ్లారు. తల్లిదండ్రులు పాము కాటేసిందన్న విషయాన్ని గమనించి వెంటనే పిట్టలవానిపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకెళ్లారు. పరిస్థితి విషమించడంలో మెరుగైన వైద్యం కోసం తెనాలి ప్రభుత్వ వైద్యశాలకు తీసుకెళ్తుండగా మార్గమధ్యంలో దుర్గ భవాని మృతి చెందింది.

ఓటు హక్కును వినియోగించుకోవాలి

బాపట్ల : ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని బాపట్ల ఆర్‌డిఒ గంధం రవీందర్ తెలిపారు. తహశీల్దార్ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులతో ఎన్నికల ప్రవర్తన నియమావళి నిబంధనలపై మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్‌డిఒ ఈనెల 18న ఎన్నికల నోటిఫికేషన్ వస్తుందని, 14 వరకు ఫామ్ 6, ఫామ్ 8 దరఖాస్తులు చేసుకోవచ్చన్నారు. ఓటు మార్పులు, చేర్పులకు అవకాశం ఉందని, ప్రతి ఒక్కరూ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో బాపట్ల తహశీల్దారు శ్రావణ్ కుమార్, పివిపాలెం తహశీల్దారు స్ఫూర్తి తదితరులు పాల్గొన్నారు.

హరీష్‌కు ఆరెంజ్ బెల్ట్ ప్రదానం

ప్రజాశక్తి-వేటపాలెం

హరీష్‌కు ఆరెంజ్ బెల్ట్ ప్రదానం చేసినట్లు కరస్పాండెంట్ వి సుబ్బారావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వేటపాలెం మండలంలోని రామానగర్ గ్రామంలోని వివేక స్కూల్లో సోమవారం పోటీలు నిర్వహించామన్నారు. ఐదో తరగతి చదువుతున్న హరీష్‌కు ఆరెంజ్ బెల్ట్ ప్రదానం చేశారు. ఈ సందర్భంగా కరాటే మాస్టర్ కావూరి నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ శిక్షణలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు వివిధ రకాల బెల్టుల ప్రదానం జరుగుతుందన్నారు. అనంతరం హరీష్ ప్రదర్శించిన డబుల్ నాన్చాక్ అందరినీ ఆకర్షించింది. ఈ సందర్భంగా హరీష్‌ను ఉపాధ్యాయులు, పాఠశాల యాజమాన్యం అభినందించి ప్రశంసా పత్రాన్ని అందించారు.

'నవోదయ'లో ఆదర్శ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-ఇంకొల్లు రూరల్

ఇంకొల్లు ఆదర్శ హైస్కూలు విద్యార్థులు నవోదయ పరీక్షలో అర్హత సాధించారు. 2024-25 విద్యా సంవత్సరానికి 6వ తరగతి, 9వ తరగతి చదివేందుకు జవహర్ నవోదయ ప్రవేశ పరీక్ష నిర్వహించారు. పరీక్షలో పాఠశాలకు చెందిన 5వ తరగతి విద్యార్థులు భగీరథ నాయక్, సమీర్, 8వ తరగతి విద్యార్థులు షణ్ముఖ, ప్రియ అర్హత సాధించారు. విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ తోటకూర విజయభాస్కర్ అభినందించారు.

మాట్లాడుతున్న నాయకులు

పెన్షన్లు ఇంటికెళ్లి ఇవ్వాలి: సిపిఎం

ప్రజాశక్తి-కొల్లూరు

ప్రతినెలా అందించే వృద్ధులు, వికలాంగులు, వితంతువుల, వృత్తిదారుల, పెన్షన్లు వెంటనే అందించే విధంగా ఈసీ చొరవ తీసుకుని జిల్లా కలెక్టర్లకు మండల ఎంపీడీవోలతో మాట్లాడి సచివాలయం సిబ్బంది ఇళ్లకు వెళ్లి పెన్షన్లు ఇవ్వాలని సిపిఎం నాయకులు, మాజీ ఎంపీపీ అమర్తులూరి కృపానందం, వ్యవసాయ కార్మిక సంఘం కొల్లూరు మండల కార్యదర్శి బొనిగల సుబ్బారావు అన్నారు. మంగళవారం స్థానిక ప్రజా సంఘాల కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడారు. ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నందున పెన్షన్లు ఇంటి దగ్గరికి వెళ్లి పంపిణీ చేయాలని కోరారు. గ్రామ, వార్డు సచివాలయంలో ఉన్న సిబ్బందిచే పెన్షన్లు పంపిణీ చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పెన్షనర్లు శ్రీనివాసరావు, రాఘవులు కూడా పాల్గొన్నారు.

వికలాంగ ఓటర్లకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించాలి

వికలాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు మురళీకృష్ణ

ప్రజాశక్తి-రేపల్లె

ఈ సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ కేంద్రాల్లో అన్ని రకాల సౌకర్యాలు వికలాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు జానం మురళీకృష్ణ అన్నారు. పట్టణంలో రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో పరిపాలన అధికారి పద్మజకు మంగళవారం వినతిపత్రం అందించారు. అనంతరం మురళీకృష్ణ మాట్లాడుతూ.. దివ్యాంగులైన ఓటర్లకు పోలింగ్ కేంద్రాల వద్ద సమకూర్చవలసిన ప్రత్యేక సదుపాయాలు, హోమ్ ఓటింగ్, దివ్యాంగుల ఓటర్లలో ఓటింగ్ శాతం పెంపొందించేలా తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. ముఖ్యంగా వికలాంగులు పోలింగ్ స్టేషన్‌కు వచ్చేందుకు వాహన సౌకర్యం కల్పించాలన్నారు. దూర ప్రాంతాల నుంచి పోలింగ్ స్టేషన్లకు రాలేని దివ్యాంగులకు ఎన్నికల సిబ్బంది ప్రత్యేక ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు జానం మురళీకృష్ణ, కార్యదర్శి ఆలపాటి మధుసూదన్ రావు, శీలం భరత్, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

టిడిపి చీరాల అభ్యర్థి ఎంఎం కొండయ్య

ప్రజాశక్తి-చీరాల

టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం నూతనంగా రూపొందించిన సూపర్ సిక్స్ మేనిఫెస్టోతో ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని నియోజకవర్గ ఎమ్మెల్యే టిడిపి అభ్యర్థి ఎంఎం కొండయ్య అన్నారు. ఇంటింటికీ సూపర్ సిక్స్ పథకాలను, బిసి డిక్లరేషన్ ద్వారా అమలయ్యే ప్రయోజనాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ మంగళవారం ఆయన ఈపురిపాలెం సెంటర్ నుంచి గౌడ కాలనీ వరకు డోర్ టు డోర్ క్యాంపెయిన్ నిర్వహించారు. మేనిఫెస్టోపై ప్రజలకు అవగాహన కల్పించారు. అదేవిధంగా సాయంత్రం కొత్త పేట్ లోని కమిటీ హాల్‌లో బీసీ నాయకులతో ఎన్నికల వ్యూహంపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ నేపథ్యంలో మండలంలోని గవినివారిపాలెం, దేవినూతల, కావూరివారిపాలెం గ్రామాలలోని పలు కుటుంబాలు టిడిపి కార్యాలయానికి చేరుకుని ఎంఎం కొండయ్యను కలిసి మద్దతు తెలియజేశారు. ఆయా కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు గజబలి శ్రీను, సీనియర్ నాయకులు కౌతవరపు జనార్ధన్, మండలం బీసీ సెల్ అధ్యక్షుడు అంగిరేకుల వెంకటేశ్వరరావు, బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి కోసూరి శ్రీనివాస్, కార్యదర్శి రావూరి శేషగిరిరావు, బీసీ సెల్ కమిటీ సభ్యులు నాశన కిరణ్, షేక్ రషీదా పాల్గొన్నారు.

ప్రచారం నిర్వహిస్తున్న ఎంఎం కొండయ్య

వైసీపీ పాలనలో యువత భవిష్యత్తు ప్రశ్నార్థకం

గొట్టిపాటి రవికుమార్ తనయుడు హర్షవర్ధన్

ప్రజాశక్తి-సంతమాగులూరు

వైసీపీ పాలనలో యువత భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని తెలుగుదేశం పార్టీ అద్దంకి నియోజకవర్గం అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్ తనయుడు గొట్టిపాటి హర్షవర్ధన్ అన్నారు. మంగళవారం మండలంలోని గురిజేపల్లి గ్రామంలో, తన తండ్రి గొట్టిపాటి రవికుమార్‌కు మద్దతుగా ఇంటింటి ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా పార్టీ అధికారంలోకి రాగానే సూపర్ సిక్స్ పథకాల అమలు హామీలతో కూడిన కరపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా హర్షవర్ధన్ మాట్లాడుతూ జగన్ నవరత్నాల పేరుతో జనాన్ని వంచించారన్నారు. అధికారంలోకి రాగానే 2.30 లక్షల ఉద్యోగుల భర్తీ, ప్రతి ఏటా జనవరి ఒకటో తేదీన జాబు క్యాలెండర్ అంటూ అబద్ధాలు పలికిన ముఖ్యమంత్రి నిరుద్యోగులను నిలువునా మోసం చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో ధూపాటి ఏసోబు, వాసురెడ్డి, తేలప్రోలు రమేష్, పెరుమాళ్ల వీరయ్య, గాబ్రియేలు, మాజీ ఎంపీపీ సన్నెబోయిన ఏడుకొండలు, సన్నెబోయిన గురు యాదవ్, మాదాల సుబ్బారావు, డి గాలెయ్య, కొనికి గోవిందమ్మ, గుమ్మా జ్యోతి, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రచారంలో గొట్టిపాటి హర్షవర్ధన్

నర్రా సుబ్బయ్యపై ఆరోపణలు తగదు

జనసేన మండల అధ్యక్షుడు నరేష్‌యాదవ్

ప్రజాశక్తి-నిజాంపట్నం

నర్రా సుబ్బయ్యపై వైసీపీ నాయకులు లేనిపోని అసత్య ఆరోపణలు తగదని జనసేన పార్టీ నిజాంపట్నం మండల అధ్యక్షుడు మైలా నరేష్ యాదవ్ అన్నారు. మంగళవారం మండలంలోని ఆముదాలపల్లిలోని మరకా ముసలయ్య గృహంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జడ్పీటీసీ సభ్యులు నర్రా సుబ్బయ్య రెండు కోట్ల రూపాయలకు అమ్ముడుపోయాడని వైసీపీ నాయకులు తప్పుడు ఆరోపణలు చేయటం మంచి పద్ధతి కాదని అన్నారు. నర్రా సుబ్బయ్య అమ్ముడుపోయినట్లు దమ్ముంటే నిరూపించాలని సవాల్ విసిరారు. సుబ్బయ్యను విమర్శించే స్థాయి తనకు లేదన్నారు. యాదవ కులంలోనే కాకుండా అన్ని కులాల్లో సుబ్బయ్య మంచి పేరు తెచ్చుకున్నారన్నారు. ఇతరులను విమర్శించే ముందు నీ గతం గుర్తుకు తెచ్చుకుని విమర్శ చేస్తే బాగుండేదన్నారు. టీడీపి నాయకుడు, మాజీ సర్పంచ్ కొండేపు శ్రీనివాసరావు మాట్లాడుతూ వైసీపీ అధికారంలో లేనపుడు సుమారు కోటిన్నర ఖర్చు చేసి ఎంపీపీగా నర్రా సుబ్బయ్య ఎన్నికయ్యారని తెలిపారు. ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ చేసిన అభివద్ధి చూసి నర్రా సుబ్బయ్య టీడీపీలోకి వచ్చాడన్నారు. యాదవులకు రెండు పదవులు ఇచ్చారనటం సరికాదన్నారు. వార్డు నెంబర్‌కు కూడా గెలవడు అనటం సరికాదన్నారు. మరకా ముసలయ్య మాట్లాడుతూ యాదవ కులాన్ని విభజించి పాలించాలనే లక్ష్యంగా వైసీపీ నాయకులు పనిచేస్తున్నారన్నారు. నిజాంపట్నం సొసైటీ అధ్యక్షుడు మారకా శ్రీనుచే మాట్లాడించిన వారికి తగిన బుద్ధి చెబుతామన్నారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘ నాయకులు నర్రా వెంకటేశ్వరరావు, కొనికి వెంకట్రావు, ఓం ప్రకాష్, మరక నాగరాజు, సునీల్, వంశీ, కోటయ్య, మోర్ల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

సర్వర్లు పనిచేయక

బ్యాంకు ఖాతాదారుల ఇక్కట్లు

ప్రజాశక్తి-ఇంకొల్లు

ఆర్థిక సంవత్సరం ముగింపు రోజయిన మార్చి 31 ఆదివారం ఆర్థిక లెక్కలు చూసుకునేందుకు బ్యాంకుల సిబ్బంది పని చేయటం వలన, సిబందికి సోమవారం సెలవు దినంగా ప్రకటించారు. మళ్లీ మంగళవారం నుంచి యథాతథంగా బ్యాంకులు పనిచేశాయి. యూనియన్ బ్యాంకుకు సంబంధించి 2వ తేదీన సర్వర్లు పని చేయకపోవడంతో ఖాతాదారుల లావాదేవీలకు అంతరాయం ఏర్పడింది. ఇందుకు కారణం ప్రధాన శాఖలో మార్చి ఆఖరు సంబంధించిన లెక్కలు పూర్తి కాకపోవడంతో ప్రధాన బ్రాంచి నుంచే సర్వర్లు పని చేయకుండా నిలిపివేసినట్లు బ్యాంకు అధికారులు తెలిపారు. అయితే మధ్యాహ్నం నుంచి పని చేస్తాయని అధికారులు తెలిపినప్పటికీ మధ్యాహ్నం తరువాత కూడా మూడు గంటల వరకు సర్వర్లు పనిచేయలేదు. వివిధ గ్రామాల నుంచి వచ్చిన ఖాతాదారులతో పాటు స్థానిక ఖాతాదారులు నిరాశ చెంది వెనుదిరిగారు. ఇలా ఉంటే కొంతమంది ఏప్రిల్ ఒకటో తేదీన సోమవారం కూడా బ్యాంకులు ఉంటాయని వచ్చి బ్యాంకుల తలుపులు మూసివేసి ఉండటంతో నిరాశతో వెనుతిరిగిపోయారు.

వాలంటీర్లు రాజీనామా

ప్రజాశక్తి-రేపల్లె

రేపల్లె మండలంలో గ్రామ వాలంటీర్లు తమ పదవులకు మంగళవారం మూకుమ్మడి రాజీనామా చేశారు. మండలంలోని కామరాజు గడ్డ నార్త్ సచివాలయంలో 7, పిరాట్లంక సచివాలయంలో15 మంది మొత్తం 22 మంది గ్రామ వాలంటీర్లు పంచాయతీ కార్యదర్శులకు రాజీనామా పత్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా వాలంటీర్లు మాట్లాడుతూ.. ప్రజలకు సేవ చేస్తుంటే తమపై రాజకీయ పార్టీలు నిందలు వేస్తున్నాయని వాలంటీర్లు అవేదన వ్యక్తం చేశారు. పెన్షన్లు ఇవ్వకుండా తమను అడ్డుకోవడం కలచివేసిందని తెలిపారు. తమ దగ్గర్నుంచి మొబైల్ సిమ్స్, డివైస్‌లు తీసేసుకున్నారని చెప్పారు. తమను ఎన్నో రకాలుగా అవమానించినా భరించామని అన్నారు. పేదలకు ఇచ్చే పెన్షన్లను ఇవ్వకుండా అడ్డుకోవడం తమను బాధించిందన్నారు. ఉదయం నుంచి తమకు వృద్ధులు ఫోన్లమీద ఫోన్లు చేస్తున్నారని అన్నారు. ప్రతిపక్షాల తీరుతో మనస్తాపం చెంది రాజీనామాలు చేస్తున్నట్లు తెలిపారు.

ఫ్లాగ్ మార్చ్‌లో పాల్గొన్న పోలీసులు

ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకోవాలి

రూరల్ సీఐ నిమ్మగడ్డ సత్యనారాయణ

ప్రజాశక్తి-వేటపాలెం

రానున్న ఎన్నికలలో ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకోవాలని చీరాల రూరల్ సీఐ నిమ్మగడ్డ సత్యనారాయణ పిలుపునిచ్చారు. మంగళవారం మండల పరిధిలోని పందులపల్లి తోకపేట నుంచి రామన్నపేట వేటపాలెం సర్వోదయ కాలనీ ఇందిరా కాలనీ మీదుగా పోలీస్ స్టేషన్ వరకు సాయుధ బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ స్వేచ్ఛగా రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎలాంటి వివాదాలకు ఘర్షణలకు తావులేకుండా ఉండాలని కోరారు. ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు ముందు జాగ్రత్తగా పోలీస్ శాఖ అప్రమత్తంగా ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వేటపాలెం ఎస్ఐ సురేష్ పాల్గొన్నారు.

పొగాకు కిలో అత్యధిక ధర రూ.233

ప్రజాశక్తి-సంతనూతలపాడు

మండలంలోని పేర్నమిట్ట పరిధిలోనున్న ఒంగోలు 1వ పొగాకు వేలం కేంద్రానికి మంగళవారం మండలంలోని సంతనూతలపాడు గ్రామ రైతులు వేలం కేంద్రానికి 1003 పొగాకు బేళ్లను అమ్మకానికి తీసుకొచ్చారు. వాటిలో 787 బేళ్ల కొనుగోళ్లు జరిగాయి. వివిధ కారణాలతో 216 బేళ్లను తిరస్కరించారు. అత్యధిక ధర కిలో రూ.233 పలుకగా అత్యల్ప ధర రూ.220 పలికింది. సరాసరి కిలో ధర రూ.228.17 పలికింది. వేలంలో 23 కంపెనీలు పాల్గొన్నాయి. వేలం కేంద్రం నిర్వహణాధికారి ఎం రవికాంత్ వేలాన్ని నిర్వహించారు.

జెడి శీలంకు ఎంపీ టిక్కెట్ పట్ల హర్షం

ప్రజాశక్తి-అద్దంకి

మాజీ కేంద్రమంత్రి జెడి శీలంను బాపట్ల పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ప్రకటించడంపై అద్దంకి అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ తరపున నాయకులు మంగళవారం హర్షం వ్యక్తం చేశారు. షర్మిలరెడ్డి నాయకత్వంలో పార్టీ ప్రకటించిన 9 హామీలతో ప్రజల్లోకి వెళ్లి, జెడి శీలం, అద్దంకి అసెంబ్లీ అభ్యర్థిల విజయానికి కృషి చేస్తామని తెలిపారు. అధికార పార్టీ చేసిన అరాచకాలను కూడా ప్రజల్లోకి తీసుకెళ్లి, ప్రజలను చైతన్య పరుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు అడుసుమల్లి కిషోర్‌బాబు, పిసిసి మాజీ జాయింట్ సెక్రటరీ కోరే సురేంద్రనాథ్, బాపట్ల జిల్లా ప్రధాన కార్యదర్సులు వై నాగయ్య, శ్రీనివాసరావు యాదవ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పివి సురేష్‌బాబు, పట్టణ కాంగ్రెస్ అద్యక్షుడు కబలా సుబ్రహ్మణ్యం, మహిళ కాంగ్రెస్ నాయకులు దొడ్డా రోజారాణి, షేక్ సజీనా తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి కోసం ధర్నా

ప్రజాశక్తి- శింగరాయకొండ

తాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరుతూ ప్రజలు బుధవారం రోడ్డెక్కారు. గత వారం రోజులుగా శింగరాయకొండ పంచాయతీ పరిధిలోని ప్రజలు తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నారు. యినప్పటికీ ఎవరూ పట్టించు లేదు. దీంతో ఆగ్రహించిన ప్రజలు కందుకూరు రోడ్డు వద్ద ఖాళీ బిందెలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా టిడిపి పట్టణ అధ్యక్షుడు కూనపురెడ్డి వెంకటసుబ్బారావు మాట్లాడుతూ వేసవి నేపథ్యంలో తాగునీరు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే అధికారుల్లో ఎలాంటి చలనం లేదన్నారు. కొన్ని ప్రాంతాలకు రామతీర్థం నీరు సరఫరా అవుతున్నట్లు తెలిపారు. కొన్ని ప్రాంతాలకు నీరు సరఫరా కాకపోవడంతో ప్రజలు అల్లాడి పోతున్నారన్నారు. అధికారులు తక్షణమే స్పందించి తాగునీరు సరఫరా చేయాలన్నారు. లేకుంటే ఆందోళన చేయాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో షేక్ అబ్దుల్ సుభాన్ , ఎస్.ఎ. గౌస్, యస్థాని, ఒలేటి రవిశంకర్ రెడ్డి, మేకల నరేష్, షేక్ బచ్చే, కళ్లగుంట నరసింహ, జనసేన నాయకులు రాజేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ధర్నా నిర్వహిస్తున్న ప్రజలు

చెక్‌పోస్టులో ఎస్‌పి పరిశీలన

ప్రజాశక్తి- శింగరాయకొండ

మండల పరిధిలోని పెరల్ డిస్టలరీ ఫ్యాక్టరీ వద్ద జాతీయ రహదారిపై నెల్లూరు-ప్రకాశం జిల్లాల సరిహద్దులో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టును ఎస్‌పి పి. పరమేశ్వర్ రెడ్డి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన చెక్‌పోస్టులో విధులు నిర్వహిస్తున్న సిబ్బందితో మాట్లాడారు. వాహనాలను చెకింగ్ గురించి అడిగి తెలుసుకున్నారు. రాత్రుల సమయంలో నిఘా ఎక్కువ పెంచాలని సూచించారు. జిల్లాలో 18 బార్డర్ చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వాటిలో మూడు షిఫ్టులుగా సిబ్బంది పనిచేస్తున్నట్లు తెలిపారు. ఇప్పుడు వరకూ తనిఖీల్లో రూ.2.35 కోట్ల నగదు, మద్యం స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ప్రతి చెక్ పోస్ట్ వద్ద సీసీ కెమెరాల పరిరక్షణ ఉంటుందన్నారు. ఎన్నికల రీత్యా ప్రతి ఒక్కరూ సహకరించాలని సూచించారు. అనంతరం శింగరాయకొండ పోలీస్ స్టేషన్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా కేసులు వివరాలు, రౌడీషీటర్ల కదలికలను గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎఎస్‌పి కె.నాగేశ్వరరావు, డిఎస్‌పిలు అశోక్ బాబు, కిషోర్ బాబు, చంద్రశేఖర్, శింగరాయకొండ సిఐ దాచేపల్లి రంగనాథ్, ఎస్ఐ టి. శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

చెక్‌పోస్టులో పరిశీలిస్తున్న ఎస్‌పి

వైసిపిలో చేరిన వారితో మంత్రి సురేష్

వైసిపిలో చేరిక

ప్రజాశక్తి - శింగరాయకొండ

శింగరాయకొండ వడ్డెపాలెంకు చెందిన బీసీ సెల్ మండల అధ్యక్షుడు కుంచాల రవి, కుంచాల సాయి వేణు, తన్నీరు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో 8 కుటుంబాల వారు మంగళవారం వైసిపిలో చేశారు. రాష్ట్ర పురపాలక పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి, వైసిపి కొండపి నియోజకవర్గం అసెంబ్లీ అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సురేష్ సమక్షంలో వారు పార్టీలో చేరారు. మంత్రి సురేష్ వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వైసిపిలో చేరిన వారిలో తన్నీరు శ్రీను, కుంచాల ప్రసాద్, తన్నీరు ఏడుకొండలు, తన్నీరు వెంకటేష్, కుంచాల వెంకటేశ్వర్లు, కుంచాల భారతి, బూర్సు కొండయ్య, కుంచాల నిరంజన్ తదితరులు ఉన్నారు.

ప్రచారం నిర్వహిస్తున్న గూడూరి, మాగుంట రాఘవరెడ్డి

పథకాలపై ప్రచారం

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

మండల పరిధిలోని యడవల్లి గ్రామంలో టిడిపి యర్రగొండపాలెం నియోజక వర్గ అభ్యర్థి గూడూరి ఎరిక్షన్‌బాబు, ఒంగోలు ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులురెడ్డి కుమారుడు మాగుంట రాఘవరెడ్డి మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరిగి వైసిపి ప్రభుత్వ వైఫల్యాల గురించి ప్రజలకు వివరించారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే అమలు చేసే పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ ఏరువ మల్లికార్జునరెడ్డి, నాయకులు మాబు, సుధాకరరెడ్డి, శేషాద్రి, చంటి శ్రీనివాస యాదవ్, రఫీ, ఈదర మల్లయ్య, జనసేన నాయకుడు మురళి, బిజెపి నాయకుడు సీతారెడ్డి పాల్గొన్నారు.

భవిష్యత్తు గ్యారంటీ..

మండల పరిధిలోని చిలకచర్ల, నందిగూడెంలో టిడిపి యర్రగొండపాలెం నియోజక వర్గ అభ్యర్థి గూడూరి ఎరిక్షన్‌బాబు ఆధ్వర్యంలో సూపర్ సిక్స్, బాబు ష్యూరిటీ -భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎరిక్షన్‌బాబు ఇంటింటికి తిరిగి చంద్రబాబు ప్రభుత్వంలో గిరిజనులకు చేసిన అభివృద్ధి గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ ఏరువ మల్లికార్జునరెడ్డి, నాయకులు షేక్ మాబు, దొడ్డా శేషాద్రి, సుబ్బరత్నం, అంబటి వీరారెడ్డి, బాషా, శ్రీనివాస యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

వైసిపి పాలనలో దళితులకు ద్రోహం

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

వైసిపి ప్రభుత్వం దళితులకు, మైనార్టీలను ద్రోహం చేసినట్లు టిడిపి యర్రగొండపాలెం నియోజక వర్గ అభ్యర్థి గూడూరి ఎరిక్షన్‌బాబు ఆరోపించారు. స్థానిక టిడిపి కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఐదేళ్ల కాలంలో వైసిపి ప్రభుత్వం ఆరు వేల మంది దళితులను పొట్టన పెట్టుకుందన్నారు. మైనార్టీలకు తీరని అన్యాయం చేసిందన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో వైసిపికి తగిన బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ ఏరువ మల్లికార్జునరెడ్డి, నాయకులు మాబు, సుధాకర్‌రెడ్డి, శేషాద్రి, చంటి శ్రీనివాస యాదవ్, రఫీ, ఈదర మల్లయ్య, జనసేన నాయకుడు మురళి, బిజెపి నాయకుడు సీతారెడ్డి, టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

భాష్యంలో 'గ్రాడ్యుయేషన్ డే'

ప్రజాశక్తి - శింగరాయకొండ

శింగరాయకొండలోని భాష్యం పాఠశాలలో గ్రాడ్యు యేషన్ డే మంగళవారం నిర్వహించారు. ఎల్‌కెజి నుంచి ఒకటో తరగతికి, ఐదో తరగతి నుంచి 6వ తరగతిలో చేరే విద్యార్థులకు ప్రోత్సహించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ న్యాయవాది సన్నెబోయిన శ్రీనివాసులు మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు క్రమశిక్షణ, పోటీతత్వం కలిగి ఉండాలన్నారు. పెద్దలను గౌరవించాలన్నారు. మనిషికి విద్య ద్వారానే విలువ పెరుగుతుందన్నారు. పాఠశాల ప్రిన్సిపల్ జయకృష్ణ, హెచ్ఎం స్వర్ణలత మాట్లాడుతూ భాష్యం విద్యాసంస్థలు స్థాపించి 30 సంవత్సరాలు దాటినట్లు తెలిపారు. ప్రతిఏడాది గ్రాడ్యుయేషన్ డే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భాష్యం విద్యా సంస్థల చైర్మన్ రామకృష్ణ, డైరెక్టర్ హనుమంతరావు ప్రకాశం జిల్లా జోనల్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కృష్ణ గణేష్ సహాయ సహకారాలతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థుల తల్లి దండ్రులు పాల్గొన్నారు.

గ్రాడ్యుయేషన్‌లో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

పేదల సంక్షేమమే ధ్యేయం

ప్రజాశక్తి-కంభం రూరల్

పేదల సంక్షేమే ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ధ్యేయమని వైసిపి గిద్దలూరు నియోజక వర్గ ఇన్‌ఛార్జి, మార్కాపురం ఎమ్మెల్యే కె. నాగార్జున రెడ్డి తెలిపారు. కంభం పట్టణంలోని ముఖ్య నాయకులకు మంగళవారం ఆయన కలిశారు. అనంతరం కోనేటి వీధిలో ముస్లిం మైనార్టీ నాయకులతో సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా నాగార్జున రెడ్డి మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తు న్నట్లు తెలిపారు. అనంతరం మండల మాజీ సైనికుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నాగార్జున రెడ్డిని సన్మానించారు. ఈ సందర్భంగా నాగార్జున రెడ్డి మాట్లాడుతూ మాజీ సైనికుల సంక్షేమ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్ర మంలో ఎంపిపి చేగిరెడ్డి తులసమ్మ ఓబుల్ రెడ్డి, జెసిఎస్ మండల కన్వీనర్ మున్నా, వైసిపి మండల కన్వీనర్ గొంగటి చెన్నారెడ్డి ,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ నెమలిదిన్నె చెన్నారెడ్డి, సర్పంచులు, ఎంపిటిసిలు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

స్థానికులతో మాట్లాడుతున్న నాగార్జున రెడ్డి

యాదవుల సంక్షేమానికి కృషి : తాటిపర్తి

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యాదవుల సంక్షేమానికి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నట్లు వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ తెలిపారు. స్థానిక వైష్ణవి గార్డెన్స్‌లో శ్రీ కృష్ణ యాదవ్ ఆత్మీయ సమ్మేళనం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ సంక్షేమాన్ని, అభివృద్ధిని సమానంగా చూస్తూ పరిపాలన చేసిన ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మాత్రమేనని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు వెన్నా హనుమారెడ్డి, వైసిపి బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్మా యల్లేష్ యాదవ్, మార్కెట్ యార్డు డైరెక్టర్ గుమా గంగరాజు, ఎడ్యుకేషన్ కార్పొరేషన్ చైర్మన్ నాగార్జున యాదవ్, ఐదు మండలాల యాదవ సంఘం నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న తాటిపర్తి చంద్రశేఖర్

చిన్నగంజాంలో పర్యటిస్తున్న ఏలూరి సాంబశివరావు

చినగంజాంలో ఏలూరి పర్యటన

ప్రజాశక్తి-చినగంజాం

పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు మండల పరిధిలోని పలు గ్రామాల్లో మంగళవారం పర్యటించారు. తొలుత నీలయపాలెం సర్పంచి తుమాటి శ్రీనివాస్ బాబాయ్ తుమాటి వెంకటనారాయణ పెద్దకర్మకు హాజరై నివాళులర్పించారు. అనంతరం చినగంజాం గ్రామ ఉపసర్పంచి చెరుకూరు రాఘవయ్యను పరామర్శించారు. రామచంద్రనగర్‌కు లంకె పోతురాజు భార్య లంకె మహాలక్ష్మి మతి చెందడంతో ఆమె పార్థివదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం కడవకుదురులో ఇటీవల మతి చెందిన అనంత రాఘవరావు నివాసానికి వెళ్లి ఆయన చిత్ర పటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనారోగ్యంతో బాధపడుతున్న అదే గ్రామానికి చెందిన టిడిపి సానుభూతిపరుడు పత్తిపాడు సుబ్బారావు, మాజీ సర్పంచి వడ్లమూడి సుబ్బారావు నివాసాలకు వెళ్లి వారి పరామర్శించారు. ఇటీవల గుండె ఆపరేషన్ చేయించుకున్న టిడిపి కార్యకర్త శ్రీను నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఇటీవల చనిపోయిన సిద్దాబత్తిని వెంకటేష్ , బొప్పన శ్రీనివాసరావు కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో టిడిపి చిన్నగంజాం మండల అధ్యక్షుడు పొద వీరయ్య, చిన్నగంజాం సర్పంచి రాయిని ఆత్మ రావ్, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసిపి పాలనలో రాష్ట్ర భవిష్యత్తు ప్రశ్నార్థకం

ప్రజాశక్తి- రాచర్ల

వైసిపి పాలనలో రాష్ట్ర భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని గిద్దలూరు నియోజక వర్గ టిడిపి కూటమి అభ్యర్థి ముత్తుముల అశోక్ రెడ్డి ధ్వజమెత్తారు. మండల పరిధిలోని పారం, రాచర్ల, పలుగుంటిపల్లె,గౌతవరం,అన్నంపల్లె, జేపీ చెరువు, చినగానిపల్లె, అక్కపల్లె, చోలవీడు, అప్పంపేట, ఆకవీడు, ఆరవీటికోట గ్రామాల్లో అశోక్‌రెడ్డి మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా అశోక్‌రెడ్డి మాట్లాడుతూ టిడిపితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, సర్పంచులు, మాజీ సర్పంచులు ఎంపిటీసీలు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ముత్తుముల అశోక్‌రెడ్డి

నాగయ్య వర్ధంతి సభ

ప్రజాశక్తి-వేమూరు

వేమూరు నియోజకవర్గ అమృతలూరు మండలం మూల్పూర్ గ్రామానికి చెందిన జడ్పిటిసి మూల్పూర్ లావణ్య మామ మూల్పూరు నాగయ్య ప్రథమ వర్ధంతి కార్యక్రమానికి మంగళవారం వైసిపి వేమూరు నియోజకవర్గ అభ్యర్థి వరికూటి అశోక్‌బాబు, పార్లమెంటు నియోజకవర్గం నాయకులు వరికూటి అమృత పాణిలు పాల్గొని నాగయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. నాగయ్య కుమారుడు మూల్పూరు విజయ సాగర్ లావణ్య పార్టీలో చురుకుగా పాల్గొనే నాయకులని, వారి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఇదే కార్యక్రమానికి గ్రేస్ ఫౌండేషన్ అధినేత కాంగ్రెస్ పార్టీ నాయకులు కైతేపల్లి షాలేమురాజు పాల్గొని నాగయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా షాలేమురాజు, వరికూటి సోదరుల మధ్య పార్టీపై చర్చలు జరిగాయి.

టిడిపిలో చేరిక

ప్రజాశక్తి-సంతమాగులూరు

సంతమాగులూరు ఎస్సీ కాలనీ వాసులు 25 కుటుంబాల వారు మంగళవారం పుట్టావారిపాలెం గ్రామ సమీపంలో ఉన్న గొట్టిపాటి రవికుమార్ అతిథి గృహంలో మాజీ ఎంపీపీ అట్లా చిన్న వెంకటరెడ్డి, వాసురెడ్డి, అట్లా పెద్ద వెంకటరెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ పార్టీని వీడి రవికుమార్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వారికి రవికుమార్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కాలనీకి చెందిన నాయకులు మెరుగుమల్లి సత్యాలు, ఎం రాజశేఖర్, ఎం రవి, సత్యానందం, మస్తాన్, జక్రయ్య, టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నాయకుల ప్రచారం

ప్రజాశక్తి-పర్చూరు

పర్చూరు మూడో వార్డులో తెలుగుదేశం నాయకులు మంగళవారం ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి ఓటర్లను కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షులు ఏవి కృష్ణ, శ్రీరామ్ వెంకట సుబ్బారావు, కొల్లా బుల్లిబాబు, కొండ్రగుంట శివ, గడ్డిపాటి శ్రీనివాసరావు, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

అసత్య ప్రచారం మానుకోవాలి

ప్రజాశక్తి -కనిగిరి

కాంట్రాక్టర్లకు పెన్షన్ల సొమ్ము, ప్రభుత్వ నిధులు దోచిపెట్టి పేదల పెన్షన్లకు నగదు లేకుండా ఖజానా ఖాళీ చేసి ఆ నెపాన్ని టిడిపిపై నెడుతూ అసత్య ప్రచారాలు చేయడం దుర్మార్గమని టిడిపి కనిగిరి నియోజక వర్గ అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. పింఛన్లు ఇంటివద్ద ఇవ్వాలని కోరుతూ మున్సిపల్ కమిషనర్ రంగారావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ఉగ్ర మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి స్వార్థ రాజకీయాలు వల్లే పెన్షనుదారులు, వాలంటీర్లు ఇబ్బందులకు గురవుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ, మండల అధ్యక్షులు తమ్మినేని శ్రీనివాస్ రెడ్డి, నంబుల వెంకటేశ్వర్లు, నాయకులు రాచమల్ల శ్రీనివాసరెడ్డి, తమ్మినేని వెంకటరెడ్డి, షేక్ ఫిరోజ్, ఐవి. నారాయణ, తమ్మినేని సురేంద్ర, కాసుల శ్రీరామ్ యాదవ్, వివిఆర్.మనోహర్రావు, షేక్ బుడే సాహెబ్, ఈదర రవికుమార్, కె.సుబ్బారావు, ఏనుగు శ్రీనివాసులు, కరణం అరుణమ్మ, దొరసాని పాల్గొన్నారు.

పెద్దదోర్నాల : వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు ఇంటివద్దనే సచివాలయ సిబ్బంది ద్వారా పింఛన్లు పంపిణీ చేయాలని కోరుతూ ఎంపిడిఒ నాసరరెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా టిడిపి యర్రగొండపాలెం నియోజక వర్గ అభ్యర్థి గూడూరి ఎరిక్షన్‌బాబు పింఛన్ల పంపిణీకి డబ్బులు లేక దాన్ని టిడిపిపై నెట్టడం సరికాదన్నారు. వాలంటీర్లతో ప్రమేయం లేకుండా పింఛన్‌దారులకు నేరుగా ఇళ్ల వద్దకె వెళ్లి పింఛన్లు పంపిణీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ ఏరువ మల్లికార్జునరెడ్డి, నాయకులు మాబు, సుధాకర్‌రెడ్డి, శేషాద్రి, చంటి శ్రీనివాస యాదవ్, రఫీ, ఈదర మల్లయ్య, జనసేన నాయకుడు మురళి, బిజెపి నాయకుడు సీతారెడ్డి పాల్గొన్నారు.

అందని పంట నష్టపరిహారం

- రూ.1.10 కోట్లు మంజూరు చేయాలని అధికారుల నివేదిక
- మూడు నెలలైనా అందని వైనం
- ఇబ్బందులు పడుతున్న రైతాంగం

తుఫాను కారణంగా దెబ్బతిన్న వరిపంట (ఫైల్)

ప్రజాశక్తి-త్రిపురాంతకం

గత ఏడాది డిసెంబరు మొదటివారంలో మిచౌంగ్ తుపాను బీభత్సం సృష్టించింది. అన్నదాతలను కోలుకోలేని దెబ్బతీసింది. వరి, మొక్కజొన్న, మినుము, కంది, పొగాకు, వేరుశనగ తదితర పంటలు ధ్వంసమయ్యాయి. రైతులు అన్ని విధాలుగా నష్టపోయారు. అధికారులు పంట నష్టం వివరాలను సేకరించి ప్రభుత్వానికి నివేదిక అందజేశారు. యర్రగొండపాలెం నియోజకవర్గ పరిధిలోని త్రిపురాంతకం మండలంలోని గొల్లపల్లి, వెల్లంపల్లి, విశ్వనాథపురం గ్రామాల్లో కోతకు వచ్చిన వరి నేలవాలి నీటిలో తడవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. మేడపి, అన్నసముద్రం, ఎండూరివారిపాలెం, కంకణాలపల్లి, గాంధీనగర్, ముడివేముల గ్రామాల్లో మొక్కజొన్న రైతులు తీవ్రంగా నష్టపోయారు. దీంతో అధికారులు నష్టం అంచనాలు తయారు చేసి 1,418 మంది రైతులకు చెందిన 681.27 హెక్టార్లలో పంట నష్టం వాటిల్లినట్లు గుర్తించారు. అందుకు గాను రూ.1.10 కోట్లు పరిహారం మంజూరు చేయాలని నివేదికలు పంపారు.

మూడు నెలలు గడిచినా..

పంటలు దెబ్బతిన్న రైతుల వివరాలు సేకరించిన వ్యవసాయ శాఖ ప్రభుత్వానికి నివేదికలు పంపింది. రైతు భరోసా కేంద్రాల వద్ద సామాజిక తనిఖీ అనంతరం గ్రామాల వారీగా ఏయే పంటలకు ఎంతెంత పెట్టుబడి రాయితీ చెల్లించాలనేది జాబితాను రూపొందించారు. రైతుల వద్ద నుంచి బ్యాంకుల ఖాతాల నెంబర్లు సేకరించారు. ఇదంతా జరిగి మూడు నెలలు జరిగినా పంటలకు నష్టపరిహారం అందలేదని రైతులు వాపోతున్నారు. పలు గ్రామాల్లో నష్టాన్ని అంచనా వేయడంలో సంబంధిత శాఖ సిబ్బంది చొరవ చూపలేదంటున్నారు. ఒకవైపు ఎన్నికలు సమీపిస్తుండటంతో పంట నష్టపరిహారం అందేనా.? అని రైతులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. వేల రూపాయలు వెచ్చించి సాగు చేసిన పంటలు ధ్వంసం కావడంతో మరలా అప్పులు తెచ్చి సాగు చేశామని చెబుతున్నారు. ప్రభుత్వం స్పందించి సకాలంలో నష్టపరిహారం అందించాలని కోరుతున్నారు.

రైతులకు నష్టపరిహారం అందుతుంది

కె నీరజ, ఏడీఏ, యర్రగొండపాలెం

మిచౌంగ్ తుపానుతో పంటలు దెబ్బతిన్న రైతులను ఆదుకునేందుకు నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వానికి నివేదికలు పంపాం. నష్టపోయిన రైతుల బ్యాంకుల వివరాలు సేకరించాం. రైతు భరోసా కేంద్రాల వద్ద సామాజిక తనిఖీ నిర్వహించాం. నిధులు మంజూరైన వెంటనే రైతులకు పరిహారాన్ని అందజేస్తాం.

నష్ట పరిహారం మంజూరు చేయాలి

గొట్టెముక్కల రాజారామయ్య, సిపిఎం మండల కార్యదర్శి, త్రిపురాంతకం

ఎన్నో వ్యయ ప్రయాలకోర్చి పండించుకున్న పంట చేతికి దక్కేలోగా ప్రకృతి దెబ్బతీసింది. తుపానుతో పంటలు దెబ్బతిన్న రైతులకు ప్రభుత్వం వెంటనే నష్ట పరిహారాన్ని మంజూరు చేయాలి. మూడు నెలలు గడిచినా నష్ట పరిహారం మంజూరు చేయకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

తీవ్రంగా నష్టపోయా..

బొందలపాటి జాన్‌బాబు, త్రిపురాంతకం

సాగర్ ఆయకట్టులో బోరు బావి కింద వరి సాగు చేశా. పంట బాగా పండటంతో మంచి లాభాలు వస్తాయని ఆశించా. కోత దశలో తుపాను రావడంతో పంట పూర్తిగా దెబ్బతింది. 50 బస్తాలకు గాను 15 బస్తాల దిగుబడి లభించింది. పండిన పంట పెట్టుబడి దక్కనందున తీవ్రంగా నష్టపోయా.. పెట్టుబడి కూడా చేతికి రాలేదు.

వ్యవసాయ సాంకేతికత అన్నదాత చెంతకు చేరాలి

డిప్యూటీ డైరెక్టర్ జనరల్ ఆర్‌సి.అగర్వాల్

ప్రజాశక్తి-బాపట్ల

అంతర్జాతీయ వాణిజ్య దృష్టితో వ్యవసాయ రంగాన్ని ప్రోత్సహించే దిశగా నూతన సాంకేతికను అన్నదాతల చెంతకు చేర్చాలని ఐసిఎఆర్ వ్యవసాయ విద్య డిప్యూటీ డైరెక్టర్ జనరల్ ఆర్‌సి.అగర్వాల్ వ్యవసాయ యువ శాస్త్రవేత్తలకు పిలుపునిచ్చారు. బాపట్ల వ్యవసాయ కళాశాలలో రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న జాతీయ స్థాయి వ్యవసాయ విద్యార్థుల శాస్త్ర సాంకేతిక సదస్సు మంగళవారం ప్రారంభించారు. ఈ సదస్సుకు అగర్వాల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయమనే వెన్నెముకపై భారతదేశం ఆధారపడి ఉంది. ఆహార భద్రత పోషకాహారం పట్ల జాగ్రత్త వహించి రైతులు వ్యవసాయంలో మెరుగైన ఉత్పాదికత సాధించాలన్నారు. భవిష్యత్తు వ్యవసాయ శాస్త్ర సాంకేతిక రంగాల ఆలంబనగా నూతన సాంకేతిక పరిజ్ఞానం ఆవిష్కరణ దిశగా రైతుల ఆర్థిక స్థితి గతులను మెరుగుపరచడం అనే అంశంపై జరుగుతున్న ఈ సదస్సు ఎంతో కీలకమైంది అన్నారు. ఈ ఒకే ఒక్క అంశంపై అనేక సదస్సులు నిర్వహించవచ్చన్నారు. వ్యవసాయంలో మార్పు అనే దృశ్య చిత్రాన్ని ప్రదర్శించారు. భారత వ్యవసాయ పరిశోధన మండలి వారి సంస్థాగత అభివృద్ధి పథకం ద్వారా దేశంలోని 76 వ్యవసాయ విశ్వ విద్యాలయాల నుంచి 2900 మంది విద్యార్థులు , 1400 మంది అధ్యాపకులను ఎంపిక చేసి, వివిధ దేశాలలో నూతన వ్యవసాయ ఆవిష్కరణల సందర్శన శిక్షణ నిమిత్తం పంపించడం జరిగిందన్నారు. ఇందుకోసం రూ 26 కోట్లు

శాస్త్ర సాంకేతిక సదస్సుకు హాజరైన విద్యార్థులు

వెచ్చించబడిందన్నారు.
కృషికోష్ వెబ్ సైట్ లో ప్రచురించబడిన పరిశోధన పత్రాల ఆధారంగా నూతనావిష్కరణలు రూపొందిస్తున్నామని తెలియజేసారు. బి.యస్సీ చివరి యేడాది విద్యార్థులు పాల్గొనే గ్రామీణ వ్యవసాయ పని అనుభవ కార్యక్రమం కోసం మొబైల్ అప్లికేషన్ ను అభివద్ధి పరుస్తున్నామన్నారు. ఈ అప్లికేషన్ ద్వారా రైతులు తమ అభిప్రాయాలను ప్రభుత్వానికి నేరుగా తెలియజేయవచ్చున్నారు. గ్రామ స్థాయిలో కస్టమ్ హైరింగ్ సెంటర్లను ఏర్పాటు చేయడం ద్వారా విస్తతమైన యాంత్రీకరణ సాధించగలిగామని, ప్రస్తుత పరిస్థితుల్లో వ్యవసాయంలో కత్రిమ మేధ ప్రముఖ పాత్ర పోషిస్తుందన్నారు. దీని ద్వారా అంకుర సంస్థల ఆవిర్భావం జరుగుతుందన్నారు. రైతుల వ్యవసాయక్షేత్రాల్లో నీటి వినియోగ సామర్థ్యంపై విద్యార్థులు పరిశోధనలు విస్తతం చేయాలన్నారు.
సదస్సుకు అధ్యక్షత వహించిన విశ్వ విద్యాలయ ఉప కులపతి ఆర్.శారద జయలక్ష్మి దేవి మాట్లాడుతూ వాతావరణంపై ఆధారపడటం వలన వ్యవసాయం అనేక సంక్షోభాలను ఎదుర్కోవడంతో ఆహార భద్రతా సమస్యను ఎదుర్కొనవలసి వస్తుందన్నారు. ఇటువంటి సమయంలో ఈ సదస్సు నిర్వహించడం ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించడం సముచితమని తెలిపారు. స్నాతకోత్తర వ్యవసాయ విద్యార్థులు తమ ఆవిష్కరణల ద్వారా రైతుల సంక్షేమం కోసం పాటుపడాలన్నారు. వ్యవసాయంలో విలువ ఆధారిత పరిశోధనలపై దష్టి సారించాలని విద్యార్థులను కోరారు. విద్యార్థుల నూతన నైపుణ్యాలను పెంపొందించుకోవాలని, తద్వారా సాగు ఉత్పాదకత పెరగడమేకాక రైతు ఆదాయాభివద్ధికి ఇది దోహదపడుతుందన్నారు. దేశ వ్యాప్తంగా వివిధ వ్యవసాయ విశ్వ విద్యాలయాల నుంచి 700 మంది స్నాతకోత్తర విద్యార్థులు ఈ సదస్సులో పాల్గొనేందుకు నమోదు చేసుకున్నారని, 750 పరిశోధన పత్రాలు పరిశీలన నిమిత్తం అందినట్లు కళాశాల డీన్ వి శ్రీనివాసరావు తెలిపారు. ఈ సభలో పరిశోధన పత్రాల సంకలనాన్ని ఆవిష్కరించారు.సదస్సులో సెంట్రల్ టుబాకో రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ డైరెక్టర్ డా.ఎం.శేషు మాధవ్ , విశ్వ విశ్వవిద్యాలయ పి.జి. డీన్ డా. ఏ.వి.రమణ,నాబార్డ్ చీఫ్ జనరల్ మేనేజర్ ఎం.ఆర్. గోపాల్ ,ఆర్గనైజింగ్ సెక్రటరీ డి.సాయి రామ్ కుమార్ పాల్గొన్నారు.

దేశ వ్యాప్తంగా వివిధ వ్యవసాయ విశ్వ విద్యాలయాల నుంచి 700 మంది స్నాతకోత్తర విద్యార్థులు ఈ సదస్సులో పాల్గొనేందుకు నమోదు చేసుకున్నారని, 750 పరిశోధన పత్రాలు పరిశీలన నిమిత్తం అందినట్లు కళాశాల డీన్ వి శ్రీనివాసరావు తెలిపారు. ఈ సభలో పరిశోధన పత్రాల సంకలనాన్ని ఆవిష్కరించారు.

వాలంటీర్లతోనూ రాజకీయమా?

టిడిపి రాష్ట్ర కార్యదర్శి గూడపాటి శ్రీనివాసరావు

ప్రజాశక్తి-రేపల్లె

పెన్షన్ల పంపిణీపై వైసీపీ దురుద్దేశపూర్వకంగా రాజకీయం చేస్తోందని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గూడపాటి శ్రీనివాసరావు విమర్శించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం, జనసేన, బిజెపి సమన్వయకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అవ్వ తాతలకు సకాలంలో పింఛన్లు అందించటం చేతకాక వైసిపి నాయకులు వాలంటీర్లను అడ్డం పెట్టుకొని రాజకీయ క్రీడకు తెర లేపారని అన్నారు. పింఛన్ల సొమ్ముతో పాటు ప్రభుత్వ నిధులు రూ.13 వేల కోట్లు తమ సొంత గుత్తేదారులైన కాంట్రాక్టర్లకు ఎన్నికల నిబంధనలను పాటించకుండా దోచిపెట్టి, పెన్షన్ పొందే అవ్వ తాతలను మభ్యపెడుతున్నారని మండిపడ్డారు. వాలంటీర్లు తమ పార్టీ సొంత కార్యకర్తలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చేసిన వ్యాఖ్యల కారణంగా ఎన్నికల కమిషన్ వారిని విధుల నుంచి దూరంగా ఉంచిందని తెలిపారు. టిడిపి, జనసేన ఫిర్యాదుల మేరకు వాలంటీర్లను విధుల నుంచి తప్పించారని ప్రచారం చేయడం దుర్మార్గమన్నారు. జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ మత్తి భాస్కరరావు మాట్లాడుతూ పింఛన్లు పంపిణీ చేయడానికి సచివాలయ ఉద్యోగులతో ఎందుకు పంపిణీ చేయలేదని ప్రశ్నించారు. వైసీపీ పాలల్లో పేదలకు అడుగడుగున అన్యాయం జరుగుతుందని విమర్శించారు. రానున్న ఎన్నికల్లో అవినీతి పాలనకు బుద్ధి చెప్పాలని కోరారు. అనంతరం అవ్వ తాతల పింఛన్లను రేపటిలోగా అందజేయాలని మున్సిపల్ మేనేజర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి పంతాన్ని మురళీధర్‌రావు, కొక్కిలిగడ్డ వెంకటేశ్వరరావు, తాతా ఏడుకొండలు, టిడిపి పట్టణ అధ్యక్షులు గోగినేని రామారావు, వెనిగళ్ళ శివ సుబ్రహ్మణ్యం, మేక రామకృష్ణ, అన్నం సాయి, గోపరాజు ఉదయ కృష్ణ, దుళ్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్యాలయం వద్ద టిడిపి శ్రేణుల ఆందోళన

ఆత్మీయ సదస్సులో మాట్లాడుతున్న వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి కరణం వెంకటేష్

రానున్న ఎన్నికల్లో వైసిపి జెండా ఎగరేద్దాం: వెంకటేష్

చీరాల: వైసీపీ ప్రభుత్వంలోనే అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని, రానున్న ఎన్నికల్లో నియోజకవర్గంలో వైసిపి జెండా ఎగరవేద్దామని ఎమ్మెల్యే అభ్యర్థి కరణం వెంకటేష్ అన్నారు. మంగళవారం మండలం తోటవారిపాలెంలో నాయకులతో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశం, గుడిలో ప్రత్యేక పూజ కార్యక్రమాలలో అయన హాజరై మాట్లాడారు. ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందిస్తూ సచివాలయం, వాలంటీర్ వ్యవస్థ ఏర్పాటు చేసి పథకాలు అన్ని నేరుగా ఇంటి వద్దకు తెచ్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిదే అన్నారు. కావున రానున్న ఎన్నికల్లో తన గెలుపునకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు ఆశాది అంకాలరెడ్డి, మాజీ ఎంపీపీ వైస్ నాదెండ్ల కోటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి బండారు శివ పార్వతి, ఎస్సీ సెల్ అధ్యక్షులు దేవరపల్లి అబ్రహం, మహిళా అధ్యక్షురాలు శీలం వేంకటేశ్వరమ్మ, గొలకారం సాంబశివరావు, రావిపాటి లక్ష్మిపతి, మల్లెల సాంబయ్య, పర్వతనే గ్రామ ప్రజలు, గుడి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రిటర్నింగ్ అధికారి

18 నుంచి 25 వరకు నామినేషన్లు

ప్రజాశక్తి-పర్చూరు

ఈనెల 18వ తేదీ నుంచి 25వ తేదీ వరకు సార్వత్రిక ఎన్నికల నామినేషన్లను స్వీకరించనున్నట్లు పర్చూరు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి జి రవీందర్ తెలిపారు. మంగళవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ఆయన విలేఖరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెలవు దినాల్లో తప్ప ప్రతిరోజు ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం మూడు గంటల వరకు నామినేషన్లు స్వీకరించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ నెల 26న నామినేషన్ల పరిశీలన జరుగుతుందన్నారు. ఒక్కొక్కరు నాలుగు సెట్ల వరకు నామినేషన్లు దాఖలు చేయవచ్చని తెలిపారు. ఈనెల 29న నామినేషన్ల ఉపసంహరణ అనంతరం తుది జాబితా విడుదల చేస్తామని చెప్పారు. మే 13వ తేదీన పోలింగ్ జరగనున్నట్లు ఆయన వివరించారు. మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ కింద ఎవరైనా ఎన్నికల నియమావళిని అతిక్రమించిన ఎడల కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వచ్చిన ఫిర్యాదులను 100 నిమిషాల్లో పరిష్కరిస్తామని అధికారులు తెలిపారు. మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ కింద ఇప్పటివరకు నియోజకవర్గంలో 101 కేసులు నమోదు చేసినట్లు చెప్పారు. మార్టూరులో 20, పర్చూరులో 29, కారంచేడులో 2, ఇంకొల్లులో 33, యద్దనపూడిలో 16, చిన్నగంజాంలో ఒక కేసు నమోదు అయినట్లు ఆయన వివరించారు. ఇప్పటివరకు అనుమతి లేకుండా తరలిస్తున్న రూ.8,27,540/- నగదుని సీజ్ చేసినట్లు ఆయన వివరించారు. నగదు తరలింపుకు సంబంధించి మార్టూరులో మూడు కేసులు, చిన్నగంజాంలో ఒక కేసు నమోదు అయినట్టు ఆయన వివరించారు. ఎన్నికల ప్రచారంలో అన్ని అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని వివిధ పార్టీల నాయకులను కోరారు. సమస్యాత్మక గ్రామాల్లో పకడ్బందీగా ఏర్పాట్లు చేసినట్లు బాపట్ల డిఎస్పి మురళీకృష్ణ తెలిపారు. అందరూ స్వేచ్ఛగా తమ ఓటు హక్కుని సద్వినియోగం చేసుకోవాలన్నారు. నియోజకవర్గంలో 62 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని వాటి పట్ల ప్రత్యేక దష్టి సారించినట్లు ఆయన వివరించారు. కార్యక్రమంలో పర్చూరు తహశీల్దార్ సుబ్బయ్య, సీఐ సీతారామయ్య, పర్చూరు ఎస్సై రమేష్, యద్దనపూడి ఎ జీవి చౌదరి తదితరులు పాల్గొన్నారు.

భట్టిప్రోలులో వైసీపీ ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి-భట్టిప్రోలు

ప్రచారం చేస్తున్న వరికూటి వరలక్ష్మి

వేమూరు నియోజకవర్గం మట్టిప్రోలు మండల కేంద్రంలో వైసీపీ ఎన్నికల ప్రచారాన్ని మంగళవారం కొనసాగించారు. సోమవారం నియోజక వర్గంలోని కొల్లూరు మండలం చిలుమూరు గ్రామంలోని దేవస్థానం నుంచి ప్రారంభించిన వైసీపీ ఎన్నికల ప్రచారంలో భాగంగా రెండోరోజు పట్టిప్రోలు అద్దేపల్లి గ్రామాల్లో వైసిపి అభ్యర్థి వరికూటి అశోక్‌బాబు సతీమణి వరికూటి వరలక్ష్మి విడివిడిగా ప్రచారాన్ని చేపట్టారు. వరలక్ష్మి పలువురు వైసిపి మహిళా నాయకులతో కలసి ఇంటింటికీ తిరిగి మహిళలకు తిలకం దిద్ది ఓట్లను అభ్యర్థించారు. అలాగే అశోక్ బాబు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల కొనసాగింపునకు మరోమారు ముఖ్యమంత్రిగా జగన్మోహన్‌రెడ్డిని ఎన్నుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని వివరిస్తూ ఓట్ల అభ్యర్థించారు. వీరి వెంట వైసీపీ నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

నూతలపాడులో పోలీసుల కవాతు

ప్రజాశక్తి-పర్చూరు

కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

మండల పరిధిలోని నూతలపాడులో పోలీసులు కవాతు నిర్వహిస్తున్నారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో మంగళవారం బిఎస్ఎఫ్ దళాలతో కలిసి పలు గ్రామాల్లో కవాతు నిర్వహించినట్లు సీఐ సీతారామయ్య తెలిపారు. స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకునేందుకు ప్రజల్లో ముందుగా ఆత్మ స్థైర్యాన్ని నింపేందుకు పట్టణంలో కవాతు నిర్వహించినట్లు పోలీసులు వివరించారు. కార్యక్రమంలో ఎస్ఐ రమేష్, సిబ్బంది పాల్గొన్నారు.

స్ట్రాంగ్ రూములను పరిశీలించిన అధికారులు

ప్రజాశక్తి-పర్చూరు

పర్చూరులో ఎన్నికల సామగ్రిని నిక్షిప్తం చేసే స్ట్రాంగ్ రూములను అధికారులు పరిశీలించారు. మంగళవారం పర్చూరు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి రవీందర్, బాపట్ల డిఎస్పీ మురళీకృష్ణ స్థానిక బిఎఆర్ జూనియర్ కళాశాలలో ఉన్న స్ట్రాంగ్ రూములను సిబ్బందితో కలిసి పరిశీలించారు. ఇక్కడ బాపట్ల పార్లమెంట్, పర్చూరు అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన సామగ్రిని నిక్షిప్తం చేస్తారని తెలిపారు. వీరి వెంట పర్చూరు తహశీల్దార్ సుబ్బయ్య, పర్చూరు సిఐ సీతారామయ్య, ఎస్ఐ రమేష్, యద్దనపూడి ఎస్ఐ జీవి చౌదరి తదితరులు పాల్గొన్నారు.

ముగ్గురు వాలంటీర్లు రాజీనామా

ప్రజాశక్తి-భట్టిప్రోలు

భట్టిప్రోలు సచివాలయం-2 పరిధిలోని ముగ్గురు వాలంటీర్లు తమ ఉద్యోగానికి రాజీనామా చేశారు. సచివాలయ పరిధిలోని కే దుర్గా మాధవి, పి క్రాంతిప్రియ, సిహెచ్ జయరామ్, తేజాలు తమ రాజీనామా పత్రాలను సంబంధిత అధికారులకు అందజేశారు. అనంతరం వేమూరు వైసిపి అభ్యర్థి వరికూటి అశోక్ బాబును కలిసి పార్టీ పరిస్థితులను సమీక్షించి పార్టీలో పని చేసినందుకు ముందుకు వచ్చినట్లు పేర్కొన్నారు. ప్రతి నెల అవ్వ తాతలకు తాము చేసే సేవలను ప్రస్తుతం ఎన్నికల అధికారి దూరం చేసిన దృష్ట్యా మనస్తాపానికి గురై రాజీనామా చేసినట్లు వారు పేర్కొన్నారు. వీటితోపాటు అశోక్‌బాబును కలిసిన వారిలో వైసీపీ నాయకులు కరీంశెట్టి బాలు, సయ్యద్ సిరాజుద్దీన్ ఉన్నారు.

నివాళి అర్పిస్తున్న దృశ్యం

అన్నమ్మకు ఘన నివాళి

ప్రజాశక్తి-సంతనూతలపాడు

సంతనూతలపాడు ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు మాతృమూర్తి రిటైర్డ్ టీచర్ తలతోటి అన్నమ్మ వారి స్వగ్రామం గుంటూరు జిల్లా తూబాడు గ్రామంలోని వారి స్వగృహంలో సోమవారం సాయంత్రం మరణించారు. ఆమె మరణించిన విషయం తెలుసుకున్న పలువురు ఆమె పార్థివదేహాన్ని మంగళవారం సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నివాళులర్పించినవారిలో సంతనూతలపాడు మండల వైసీపీ అధ్యక్షులు దుంపా చెంచిరెడ్డి, జెసిఎస్ కన్వీనర్ దుంపా యలమందారెడ్డి, జెడ్పిటిసి దుంపా రమణమ్మ, ఎంపీపీ బి విజయ, ఏఎంసీ చైర్మన్ మారెళ్ల బంగారుబాబు, ఎన్‌జి పాడు మండల వైసీపీ అధ్యక్షుడు పోలవరపు శ్రీమన్నారాయణ, పంచాయతీరాజ్ విభాగం జిల్లా అధ్యక్షుడు నర్రా సురేష్, గృహ నిర్మాణ సంస్థ రాష్ట్ర డైరెక్టర్ కొలకలూరి విజయ్‌కుమార్ చౌటపాలెం సర్పంచ్ కాట్రగడ్డ శ్రీనివాసరావు తదితరులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

ఆ డ్రైవర్‌కు డ్యూటీ నేను వేయలేదు

- ట్రాఫిక్ ఉన్నతాధికారి ధనమ్మ

ప్రజాశక్తి-పొదిలి

పొదిలిలో 103 జ్వరంతో బాధపడుతున్న డ్రైవర్ ఎండిఏ బాజీకి శనివారం తాను డ్యూటీ వేయలేదని స్థానిక డిపో ట్రాఫిక్ పర్యవేక్షణాధికారి జి ధనమ్మ వివరణ ఇచ్చారు. ఆదివారం ప్రజాశక్తిలో 'పొదిలి ఆర్టీసిలో అధికారుల ఇష్టారాజ్యం' అనే శీర్షికన ప్రచురితమైన వార్తకు ఆమె స్పందించారు. జరిగిన సంఘటనకు తాను బాధ్యురాలిని కాదన్నారు. శనివారం సదరు డ్రైవర్ డ్యూటీలో ఉన్న సమయంలో తాను సెలవులో ఉన్నానన్నారు. యూనియన్ నాయకులు తనపై ఈ విధమైన ప్రచారం చేయడంలో వాస్తవం లేదని వివరించారు.

ప్రచార రథంపై మాట్లాడుతున్న కోన

మౌలిక వసతుల కల్పనకు కృషి: కోన

ప్రజాశక్తి-బాపట్ల

నల్లమడ డ్రెయిన్ పరివాహక ప్రాంత గ్రామాలైన తూర్పు, పశ్చిమ పిన్నిబోయినవారిపాలెం గ్రామాలతో పాటు కప్పలవారిపాలెం గ్రామానికి అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పిస్తామని బాపట్ల శాసనసభ్యులు కోన రఘుపతి అన్నారు. మంగళవారం బాపట్ల మండలం తూర్పు పడమర పిన్నిబోయినవారిపాలెం, కప్పలవారిపాలెం గ్రామాల్లో ఎమ్మెల్యే కోన రఘుపతి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నల్లమడ వాగుకు అత్యంత సమీపంలో ఆనుకొని ఉన్న గ్రామాలను మరింత అభివృద్ధి చేసే దిశగా ప్రత్యేక ప్రణాళిక రూపకల్పన ద్వారా అవసరమైన వసతులు కల్పిస్తామన్నారు. ప్రచార కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు, ఆయా గ్రామాలకు చెందిన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

టిడిపిలో చేరిక

ప్రజాశక్తి-యద్దనపూడి

మండలంలోని వింజనంపాడు, యనమదల గ్రామాల నుంచి మంగళవారం వైసిపి నుంచి స్థానిక శాసన సభ్యులు ఏలూరి సాంబశివరావు సమక్షంలో టిడిపిలో చేరారు. టిడిపిలో చేరిన వారిలో బిసి, ఎస్‌సి కాలనీ వాసులు ఉన్నారు. కార్యక్రమంలో వింజనంపాడుకు చెందిన కె నాగరాజు, వెంకటేష్, ఎస్. సుధీర్, వి నాగేశ్వరావు, బాబు, యనమదల కు చెందిన భద్రయ్య, అప్పారావు, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

25వ డివిజన్‌లో దామచర్ల ప్రచారం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

జనం కోసం జనార్ధన్ కార్యక్రమం ఒంగోలు నగరంలోని 25వ డివిజన్ గంటపాలెంలో మంగళవారం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు దామచర్ల జనార్ధనరావు ఇంటింటికీ వెళ్లి మహిళలు, యువతతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. డివిజన్‌లో సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలను అందజేశారు. టిడిపి అధికారంలోకి వస్తే అమలు చేయబోయే సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా దామచర్ల జనార్ధనరావు మాట్లాడుతూ చంద్రబాబు ఒక విజన్ ఉన్న నాయకుడని..రాష్ట్ర భవిష్యత్తు బాగుండాలంటే ఆయన మళ్లీ సిఎం కావాలని పిలుపునిచ్చారు. వచ్చే ఎన్నికల్లో తెదేపా గెలుపు అత్యవసరమని, ఇందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో షేక్ రియాజ్, కామేపల్లి శ్రీనివాసరావు, కొఠారి నాగేశ్వర రావు, బండారు మాధన్, పి వెంకటేశ్వరెడ్డి, డివిజన్ అధ్యక్షులు పులివర్తి అజయ్, పోకల నరేష్, మలిశెట్టి శ్రీను, శిఖాకొల్లు సత్యనారాయణ పాల్గొన్నారు.

పార్టీలో చేరిన వారితో జనార్ధన్

టిడిపిలో చేరిక

స్థానిక టిడిపి కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో మంగళవారం ఒంగోలు నగరంలోని అంబులెన్సు డ్రైవర్స్ అసోసియేషన్ అధ్యక్షులు తన్నీరు మోహన్, ఎస్‌కె ఖాజావలి, మంత్రి మనోహర్, కిలారి విజయ్, ఆడే శ్రీనివాసరావు, కార్యవర్గ సభ్యులు పార్టీలో చేరారు. కొత్తపట్నం మండలం మడనూరు గ్రామానికి చెందిన వైసిపి నాయకులు పొన్నపూడి అగ్గెయ్య, కోడూరి రామలింగం, కాటం కుమార్, ప్రళయకావేరి బాబులు, తులసింగారి లక్ష్మణ్.. ఒంగోలు మాజీ శాసనసభ్యులు దామచర్ల జనార్ధనరావు, జనసేన జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్ సమక్షంలో పార్టీలో చేరారు. వారితో పాటు కుటుంబ సభ్యులు, అనుచరులు సుమారుగా 120 మందికి జనార్ధనరావు కండవాలు కప్పి స్వాగతం పలికారు. కార్యక్రమంలో మడనూరు గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వేసవిలో ఇబ్బందులు లేకుండా చర్యలు

అధికారులకు కలెక్టర్ రంజిత్‌బాషా ఆదేశం

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

పగటి ఉష్ణోగ్రతలు పెరుగుతున్నందున వడగాల్పులకు ప్రాణ నష్టం వాటిల్లకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు. పెరుగుతున్న వడగాల్పులు, సంసిద్ధత, ఉపశమన చర్యలపై జిల్లాస్థాయి సమన్వయ కమిటీ సమావేశం స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో మంగళవారం జరిగింది. కలెక్టర్ మాట్లాడుతూ పట్టణాలు, మండల కేంద్రాలు, ఆయా గ్రామాలలో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ తెలిపారు. వడదెబ్బ తగలకుండా ప్రజలు ముందస్తుగా తీసుకోవలసిన జాగ్రత్త చర్యలపై అవగాహన కల్పించాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందికి ఎన్నికల నుంచి మినహాయింపు ఇచ్చినందున విస్తత ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ప్రస్తుతం వేసవిలో పగటి ఉష్ణోగ్రతలు 47 నుంచి 48.3 డిగ్రీల వరకు నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ ప్రకటించిందన్నారు. ఈ నేపథ్యంలో ప్రజలకు తాగునీరు అందుబాటులో ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. వడగాల్పులు పెరిగితే పశువులు, గేదెలు, పక్షులు, జంతువులు మతి చెందే అవకాశం ఉందని, మరణాల నివారణపై చర్యలు తీసుకోవాలన్నారు.

ఉపాధి పనులు జరిగే ప్రాంతాలలో అధికారులు టెంట్, త్రాగునీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని కలెక్టర్ రంజిత్‌బాషా తెలిపారు. అత్యవసర పరిస్థితుల కోసం ప్రస్తుతం జిల్లాలో 70 వేల ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఉండగా మరో రెండు లక్షలు ప్యాకెట్లు సిద్ధం చేసుకోవాలన్నారు. ఉపాధి హామీ పనులు ఉదయం ఆరు నుంచి పదిన్నర గంటలకు పూర్తయ్యేలా చూడాలన్నారు. వడగాల్పులు అధికంగా నమోదయ్యే అవకాశం ఉందన్నారు.

కృష్ణ, పశ్చిమ డెల్టా నుంచి విడుదలయ్యే నీటితో జిల్లాలోని సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులన్నీ నింపాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రస్తుతం విడుదలైన నీరు కాల్వల ద్వారా జిల్లాకు చేరుతుందన్నారు. తాగునీటి అవసరాలకు గాకుండా నీటి చౌర్యానికి పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామాలలో చెడిపోయిన చేతి పంపులు, బోర్లన్నింటిని యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. బాపట్ల పట్టణంలో సమ్మర్ స్టోరేజ్ ట్యాంకల ఏర్పాటు, నిల్వ సామర్థ్యం పెరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.

సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, బాపట్ల, చీరాల, రేపల్లె ఆర్డీవోలు జి.రవీందర్, జి.సూర్యనారాయణరెడ్డి, హేలా షారోన్, వైద్య ఆరోగ్యశాఖ అధికారిని ఎస్.విజయమ్మ, అనుబంధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

'లిబరేషన్ కాంగ్రెస్' అభ్యర్థులు వీరే..

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

జిల్లా పూర్వ కలెక్టర్ జిఎస్ఆర్‌కెఆర్ విజయ్‌కుమార్ స్థాపించిన లిబరేషన్ కాంగ్రెసు పార్టీ తరపున నాలుగు అసెంబ్లీ స్థానాలకు పోటీ చేసే అభ్యర్థులను మంగళవారం నాడు ప్రకటించారు. యర్రగొండపాలెం నుంచి తేళ్ల ఎబ్బీరాణి, కొండపి-కనపర్తి శివరాం, గిద్దలూరుకు ఠాగూర్ నాయక్ జనావత్, కనిగిరి-దమ్ము వెంకటేష్‌లను అభ్యర్థులుగా ప్రకటించారు. ఎన్నికల్లో పోటీ చేసేందుకు వీళ్లు సన్నాహాల్లో ఉన్నారు. పూర్వ కలెక్టర్‌గా పనిచేసిన విజయ్‌కుమార్ ఇటీవలే జిల్లాలోనూ పాదయాత్ర నిర్వహించారు. దళిత గిరిజన ఆవాస ప్రాంతాల్లో సమస్యలపై ఆయన అధ్యయనం చేశారు. పాలకపార్టీలపై ఆయన తనదైన శైలిలో ధ్వజమెత్తారు. ఇప్పుడు లిబరేషన్ పార్టీని స్థాపించి ఎన్నికల బరిలోకి దిగారు.

రైజ్ కళాశాలలో పరిశీలిస్తున్న కలెక్టర్ దినేష్‌కుమార్

స్ట్రాంగ్ రూమ్‌లకు ముందస్తు ఏర్పాట్లు చేపట్టండి

కలెక్టర్ దినేష్‌కుమార్

ప్రజాశక్తి- ఒంగోలు కలెక్టరేట్

ఎన్నికల నేపథ్యంలో స్ట్రాంగ్ రూమ్‌లకు అవసరమైన ముందస్తు ఏర్పాట్లను పటిష్టంగా చేపట్టాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఏఎస్ దినేష్‌కుమార్ అధికారులను ఆదేశించారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో రైజ్ ఇంజనీరింగ్ కళాశాలలో (రైజ్ కృష్ణసాయి గాంధీ గ్రూప్ ఆఫ్ ఇనిస్టిట్యూషన్స్) ఏర్పాటు చేయనున్న స్ట్రాంగ్ రూమ్స్, కౌంటింగ్ ముందస్తు ఏర్పాట్లను మంగళ వారం ఉదయం జిల్లా ఎన్నికల అధికారి ఏఎస్ దినేష్‌కుమార్, ఎస్‌పి పి.పరమేశ్వరరెడ్డిలతో కలిసి పరిశీలించారు. అధికారులకు తగు సూచనలు, ఆదేశాలు ఇచ్చారు.

మార్కాపురంలో 'ఇంటింటికీ మన కందుల'

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురం పట్టణంలోని నాలుగో వార్డులో 'ఇంటింటికీ మన కందుల' ఎన్నికల ప్రచారం టిడిపి ఉమ్మడి అభ్యర్థి కందుల నారాయణరెడ్డి సతీమణి కందుల వసంతలక్ష్మి, కందుల రోహిత్‌రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ప్రతి ఇంటికీ వెళ్లి కందుల నారాయణరెడ్డిని, ఒంగోలు పార్లమెంట్ కూటమి ఉమ్మడి అభ్యర్థి మాగుంట శ్రీనివాసులురెడ్డిని గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో పట్టణ టిడిపి నాయకులు, తెలుగు మహిళలు పాల్గొన్నారు.

ప్రచారంలో వసంతలక్ష్మి

28 మంది వాలంటీర్ల మూకుమ్మడి రాజీనామా

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

వాలంటీర్ల పట్ల ప్రతిపక్షాల కుట్రలను నిరసిస్తూ ఒంగోలు కార్పొరేషన్ పరిధిలోని 21వ డివిజన్ ధారావారి తోట ,దేవుడు చెరువు సచివాలయంకు చెందిన 28 మంది వాలంటీర్లు స్వచందంగా రాజీనామా చేశారు. ఈ మేరకు తమ రాజీనామా పత్రాలను స్థానిక కార్పొరేటర్ యనమల నాగరాజుతో కలసి సచివాలయం అడ్మిన్ సెక్రటరీకి అందజేశారు. అనంతరం పలువురు వాలంటీర్లు మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య సమన్వయ కర్తలుగా వుంటూ ప్రజా సేవ చేస్తున్న తమ పట్ల ప్రతిపక్ష పార్టీలు అసత్య ఆరోపణలు చేయడం బాధాకరమని అన్నారు. ఎక్కడ ఎటువంటి అవినీతికి పాల్పడకుండా తాము ప్రజలకు సేవ చేశామన్నారు. ప్రజలకు అనుసంధానంగా వ్యవహరిస్తున్న తమ పట్ల ప్రతిపక్ష పార్టీలు లేనిపోని ఆరోపణలు చేయడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఎవరు ఎన్ని కుట్రలు పన్నినా ఇక నుంచి తామందరం వైసిపి తరపున తిరిగి అధికారంలోకి రావడమే లక్ష్యంగా పనిచేస్తామని అన్నారు. ఇప్పటి రకు తమకు ప్రజా సేవ చేసే అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి వై. ఎస్,.జగన్మోహన్ రెడ్డికి, ఒంగోలు శాసనసభ్యులు బాలినేని శ్రీనివాసరెడ్డికి, స్థానిక కార్పొరేటర్ యనమల నాగరాజుకి వారు కృతజ్ఞతలు తెలియజేశారు.

నూతన వ్యూహాత్మక పనులకు అధిక ప్రాధాన్యం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

పూడికతీత పనులకు కాకుండా నూతన వ్యూహాత్మక పనులను చేపట్టడానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ ఏఎస్.దినేష్‌కుమార్ స్పష్టం చేశారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో చేపట్టవలసిన పనులపై మంగళవారం డ్వామా కార్యాలయంలో ఆయన సమీక్ష నిర్వహించారు. గత ఆర్థిక సంవత్సరంలో చేపట్టిన పనులు, కల్పించిన ఉపాధి పని దినాలపై ఆయన ఆరా తీశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధి కల్పించడంతో పాటు స్థానిక అవసరాలు తీర్చేలా సామాజిక ఆస్తులను సష్టించాలనే ద్విముఖ వ్యూహంతో ఈ చట్టాన్ని ప్రభుత్వం తెచ్చిందన్నారు. ఇదే స్ఫూర్తితో ఈ చట్టాన్ని అమలుచేయాలని స్పష్టం చేశారు. పూడికతీత పనులకు కాకుండా అమత సరోవర్, పొలాలలో ఇంకుడు గుంతలు, కాలువగట్లపై మొక్కలు నాటడం, హార్టీ కల్చర్ ప్లాంటేషన్, అవెన్యూ ప్లాంటేషన్ వంటి పనులకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. భూగర్భ నీటిమట్టం పెంచేలా వాటర్ షెడ్స్ బందాలు క్షేత్రస్థాయి పరిస్థితిని పరిశీలించి నివేదికలు ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో విజిలెన్స్ ఆఫీసర్ ఝాన్సీ, అదనపు ప్రాజెక్ట్ డైరెక్టర్ (వాటర్ షెడ్) వందర్ మాన్, ఏ.ఓ. సిహెచ్ విజయలక్ష్మి, ఏపిడిలు, ఎపిఒలు, ఈసిలు పాల్గొన్నారు.

చెక్‌పోస్టుల వద్ద 24/7 వాహన తనిఖీలు

- అప్రమత్తంగా వ్యవహరించాలి
- నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే శాఖాపరమైన చర్యలు
- ఎన్నికల ప్రక్రియ మొదలైనప్పటి నుండి రూ.4.63 కోట్ల నగదు, గంజాయి స్వాధీనం
- ఎస్పీ వకుల్‌జిందాల్ వెల్లడి

వాహన తనిఖీలు చేస్తున్న పోలీసులు

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

చెక్‌పోస్ట్ విధులలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్పీ వకుల్‌జిందాల్ పోలీస్ సిబ్బందిని హెచ్చరించారు. మంగళవారం జిల్లా ఎస్పీ చెక్ పోస్టలలో విధులు నిర్వహించే పోలీస్ అధికారులు, సిబ్బందికి పలు సూచనలు జారీ చేశారు. ఎస్పీ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలను నిర్వహించడమే లక్ష్యంగా పటిష్ట భద్రత చర్యలు తీసుకున్నామన్నారు. రాజకీయ పార్టీల అభ్యర్థులు నగదును, మద్యాన్ని, బహుమతులను ఆశగా చూపి ఓటర్లను ప్రలోభాలకు గురిచేసే అవకాశం ఉంటుంది కనుక, వాటిని సమర్ధవంతంగా కట్టడి చెయ్యడానికి జిల్లాలో మొత్తం 12 చెక్ పోస్టలను ఏర్పాటు చెయ్యడం జరిగిందన్నారు. ప్రతి చెక్ పోస్టకు ఎస్.ఐ,సిఐ స్థాయి పోలీస్ అధికారులను ఇన్‌ఛార్జిలుగా నియమించినట్లు తెలిపారు. వారి సమక్షంలో పోలీస్ సిబ్బంది 24/7 చెక్‌పోస్టలలో విధులు నిర్వహించే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు. ఎన్నికల ప్రక్రియ మొదలైనప్పటి నుండి ఇప్పటివరకు సీజ్ చెయ్యబడిన నగదు, గంజాయి, అక్రమ మద్యం విలువ మొత్తం సుమారు రూ.4,63,65,316 ఉందన్నారు. వీటిలో ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన తరువాత సీజ్ చెయ్యబడిన నగదు, అక్రమరవాణాకు వినియోగించిన వాహనాలు, అక్రమమద్యం విలువ మొత్తం సుమారు రూ.1.43 కోట్లు ఉంటుందని ఎస్పీ తెలిపారు.

చెక్‌పోస్టలలో విధులు నిర్వహించే పోలీస్ అధికారులు, సిబ్బంది ప్రతినిత్యం 24/7 అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. అక్రమ మద్యం, నగదు, ఓటర్లను ప్రలోభాలకు గురిచేసే వస్తువులు, బహుమతులను వివిధ రూపాలలో అక్రమ రవాణా చేసే అవకాశం ఉంటుంది కనుక ప్రతి వాహనాన్నీ క్షుణ్ణంగా తనిఖీ చెయ్యాలని సూచించారు. తనిఖీ చేసిన వాహన వివరాలను రికార్డు చేసుకోవాలన్నారు. తనిఖీలలో అక్రమమద్యం, నగదు, మొదలగు వాటిని స్వాధీనం చేసుకుంటే వెంటనే సంబంధిత ఉన్నతాధికారులకు సమాచారం అందించాలన్నారు. చెక్‌పోస్టలలో వాహన తనిఖీల సమయంలో పోలీస్ అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే వారిపై శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు.